# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
24 మార్చి 2026


# ఉపాధి హామీ కూలీలు ఇవ్వడం లేదు

## కలెక్టర్‌కు వినతి



**గద్వాల బ్యూరో మార్చి 23 (నినాదం)**

జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు 3 నెలలు ఇంతవరకు వేతనాలు ఇవ్వడం లేదు నూతన జాబు కాళ్లు కూడా ఇవ్వడం లేదు అంటూ తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి. జి నర్సింలు మరియు ఇటిక్యాల మండలం మండల కోఆర్డినేటర్ ఎం వినోద ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఏప్రిల్ నుండి అమల్లోకి తేనున్న నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే పూర్తి స్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు జరపలేమంటూ అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింపజేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసింది. నోట్ ఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేస్తామని ప్రకటించింది అని తెలిపారు. ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రకార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన వారి మౌలిక హక్కుల హననానికి దోహదంచేసే లేబర్ కోడ్స్ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు మార్చి 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోర్సును అమలు చేయలేమని తీర్మానం చేసి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని తెలంగాణ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది తెలిపారు. మార్చి 29 అంతర్జాతీయ భూమిలేని నిరుపేద కూలీల హక్కు దినము రోజు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం

**డిమాండ్లు**

ఒకరోజు వేతనము ఒక్కరకి 920 రూపాయలు ఇవ్వాలి. స్త్రీపురుషులకు సమాన వేతనాలు ఇచ్చే విధంగా ఉండాలి. స్త్రీల పైన చిన్న పిల్లల పైన దాడులు జరగకుండా ప్రభుత్వ మరి కట్టాలి చట్టాలను అమలు చేయాలి. భూమిలేని నిరుపేద కుటుంబాలకు మార్చి 29న భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వాలి. కార్యక్రమంలో భాగంగా పేదరిక కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలివ్యవసాయ కూలి పని చేసే మహిళలకు ప్రస్తుత ప్రయోజన పథకం కింద నెలకు 10,000 రూపాయలు చొప్పున ఆరు నెలల 60000 వేల రూపాయలు ఇవ్వాలి. ఈఎస్ఐ కార్డులు వ్యవసాయ కూలి పని చేసే వారికి ఇవ్వాలి. కూలీలను కార్మికులుగా గుర్తించాలి



## ఆరుగురు తొలగింపు అక్రమమే...!

### జనరల్ బాడీ సమావేశం పెట్టకుండానే ఎలా తీస్తారు.

### ప్రత్యేక సమావేశం కు గైర్హాజరైనా పాలకవర్గం జిల్లా మత్స్య శాఖ అధికారి సమక్షంలో సమావేశం..!

**పాలేరు మార్చి 23( నినాదం)**

నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం లో ఆరుగురు సభ్యుల తొలిగింపు అక్రమమేనని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం పంచాయతీ కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖాధికారి శివప్రసాద్ సమక్షంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. సోసైటీలో నెలకొన్న పంచాయతీ పై క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు జనరల్ బాడీ సమావేశను నిర్వహించారు. ఈ నెల 18 న నిర్వహించాల్సిన సమావేశం గడువు కావాలని సభ్యులు కోరటంతో సోమవారం నిర్వహించారు. సోసైటీలో మొత్తం 28 మంది ఉండగా.సమావేశం కు సోసైటీ పాలకవర్గం మొత్తం గైర్హజరైయ్యారు. 21 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో గతం లో ఆరుగురు సభ్యులను జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండానే ఏకపక్షంగా తొలిగించారని.తమకు సమాచారం లేకుండానే. ఆరుగురు ను తొలిగించారని సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. ఆ ఆరుగురు సభ్యులను తీసుకోవటం తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తీర్మానించారు. అదే విధంగా గతంలో సభ్యులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని తీర్మానించారు. పాలకవర్గం జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించలేదని వారి పై చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివ ప్రసాద్, సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, మత్స్యశాఖ అసిస్టెంట్ భానుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జీ.రవి, మత్స్యసోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయండి

### టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. టి వెంగళరావు

**పాలేరు మార్చి 23( నినాదం)**



సోమవారం నేలకొండ పల్లి మండల స్థానిక ప్రాథమిక పాఠశాల సింగారెడ్డి పాలెం లో ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము విద్యకు కేటాయించిన, బడ్జెట్, ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత దిగజార్చే విధంగా ఉందని ఆయన విమర్శించారు. ఇలాంటి బడ్జెట్ వల్ల ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కాకపోగా, పేదలకు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకొరకు విద్యకు కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించాలని,విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అనేక పెండింగ్ సమస్యల సాధన కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు ఈనెల 24వ తారీఖున ధర్నా నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలియజేసినారు.
ఈ ధర్నా నిరసన కార్యక్రమంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు.

1. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు 20% బడ్జెట్ ను కేటాయించాలి. 2. డీఎస్సీ 2003 టీచర్లకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 3. ఉద్యోగులకు పి ఆర్ సి. ది 01-07-2023 నుండి అమలు చేయాలి 4. 5 డి ఏ. బకాయిలను వెంటనే చెల్లించాలి. 5. పెన్షనరీ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలి. 6. 317 స్థానికత నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి. 7. అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులు మరియు శాశ్వత ఎంఈఓ పోస్టులను ఇవ్వాలి. 8. గురుకులాలలో శాస్త్రీయ టైం టేబుల్ ను విడుదల చేయాలి. 9. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు జీవితాన్ని వెంటనే చెల్లించాలి. 10. కేజీబీవీ, యు ఆర్ ఎస్ , కాంట్రాక్టు ఉద్యోగులకు మూల వేతనం అమలు చేయాలి. 11. గిరిజన ఆశ్రమ స్కూళ్లలో పండిత వ్యాయామ పోస్టులను అప్ గ్రేట్ చేయాలి. ఇంకా విద్యారంగంలో అనేక సమస్యలు అపరిస్కృతంగా మిగిలి ఉన్నాయి వీటిని అన్నింటిని ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి రామారావు జిల్లా కౌన్సిలర్ కోటేశ్వరరావు రవి గణేష్ గోవిందరెడ్డి చైనా రమాదేవి శంకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై సీపీఎం పాదయాత్ర

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం)**

నగరంలోని దొడ్డి కొమురయ్య నగర్ లో ప్రజల కోసం సిపిఎం అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం సిపిఎం నగర కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నిజామాబాద్ జిల్లా బాధ్యులు బుర్రి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిలిపోయిన మంచినీటి పైపులైన్లను సరిచేసి ప్రజలకు మంచినీరు అందించే విధంగా మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. రిపేర్ అయిన బోర్లను బాగు చేయించాలని, మంచినీరు కోసం కట్టించిన ట్యాంకులలో చెత్త వేయడం జరుగుతుందని, ఆ ట్యాంకులు క్లీన్ చేయించి ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు అందించాలని పేర్కొన్నారు. లేదంటే రేపు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం భగత్ సింగ్ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులర్పించి పాదయాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కమిటీ సభ్యులు సురేష్, విగ్నేష్, శాఖ సభ్యులు శ్రీదేవి, లలిత, లక్ష్మీబాయి, రజియా, సంగీత, జయశ్రీ, మాజిత, ఎం.లక్ష్మి, గోదావరి, భాయ్, పంచ పూల తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజుకు ఇండ్ల స్థలాల పోరాటం

### ప్రధాన సమస్యను పట్టించుకోని యూనియన్ నాయకులు

### యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు పోరాటానికి సిద్ధం కావాలి

**ఖమ్మం, మార్చి 23(నినాదం):**

జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలుగా అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొరకొప్పుల రాంబాబు మాట్లాడుతూ... జర్నలిస్టులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించే జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేసుకునేందుకు ముందుకు రాకపోగా అందరి ఇళ్ల స్థలాల కై పోరాటం చేస్తున్న వారికి మద్దతు తెలపకపోవడం చాలా బాధాకరమన్నారు. పోరాటం చేయకుండా ఇళ్ల స్థలాలు రావని గత రెండున్నర దశాబ్దాల కాలంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తెలిసిన విషయమే. యూనియన్లు ఆయా సంఘాల కార్యక్రమాలకు, సభలు సమావేశాలకు జర్నలిస్టులను వాడుకోవడమే కానీ వారి ప్రధాన సమస్య ఇండ్ల స్థలాల సమస్యను తీర్చేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు.




సమాజంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలంటే పోరాటం చేయక తప్పడం లేదని, అదే తరహాలో నేడు ఆశా కార్యకర్తల జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జర్నలిస్టులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నాయకుల మాటలు నమ్మి ఇప్పటికే రెండున్నర దశాబ్దాల కాలం మోసపోయావని ప్రతి జర్నలిస్టు గమనించాలన్నారు. సమాజంలో ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల అమలు కోసం, జీతభత్యాలు లేకపోయినప్పటికీ, కాల పరిమితి లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను మోసం చేసే ప్రభుత్వాలు భవిష్యత్తులో మనుగడను కొనసాగించలేవని పేర్కొన్నారు. భార్య, పిల్లలు, కుటుంబ నేపథ్యాన్ని వదిలి గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ యూనియన్లు, నాయకులు గుర్తించక పోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మార్చి 31 అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే పోరాటాన్ని రిలే నిరాహారదీక్ష గా కొనసాగిస్తానని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు స్వతంత్రంగా ఆలోచించి తమ సమస్యగా పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.





## రామదాసు మందిరంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం!

### అంగరంగ వైభవంగా కళ్యాణం వేడుకలు పనులు

**పాలేరు మార్చి 23( నినాదం )**

భద్రాచలం దేవస్థానం నిర్మాత, పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు జన్మస్థలం) లో సోమవారం శ్రీరామనవమి వేడుకలు ప్రారంభించారు. భద్రాచలం దేవస్థానం తరహా లోనే కల్యాణం పనులు చేపట్టారు. స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో వసంతరాత్రుల సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టారు. స్థానిక మహిళలు తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు ను దంచి. ముత్యాల తలంబ్రాలను కలిపారు. కళ్యాణం కు అవసరమైన సాంప్రదాయ పనులను మహిళలు అంత్యంత భక్తి శ్రద్దలతో పూర్తి చేశారు. సామాజిక కార్యకర్త, తెలుగు బుక్ రికార్డు గ్రహీత గండికోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రామదాసు కీర్తనల భజన 'కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, భక్తులు పెండ్యాల శ్రీమతి, జక్కేపల్లి ఉషా, లక్ష్మి, రాయపూడి ఉషా, మల్లికాంబా, పూజారి సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### అవసర సమయంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత: అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి

**చేవెళ్ల మర్చి 23( నినాదం):-**

రక్తదానం ప్రాణదానంతో సమానం ప్రాణదానంతో సమానం,వసర సమయంలో రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ళ కు చెందిన సామాజిక సేవకుడు, స్థానిక యువకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం 'చేవెళ్ల న్యూస్ గ్రూప్' వాట్సాప్ వేదికగా పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగికి అత్యవసరంగా 0+ రక్తం అవసరమని సమాచారం తెలుసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జగన్నాథ్ రెడ్డి స్పందించి ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యుల పర్యవేక్షణలో రక్తదానం చేశారు. ఆయన సేవాస్ఫూర్తిని స్థానికులు అభినందించారు. ఇలాంటి సందర్భాల్లో యువత ముందుకు రావాలని పలువురు కోరారు. అవసర సమయంలో చేసిన ఈ సహాయం పలువురికి ప్రేరణగా నిలిచింది.



## "జర్నలిస్టులపై దాడి" ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం

### జర్నలిస్టులపై దాడికి పాల్పడినవారిని చట్ట పరంగా శిక్షించాలి.

### చేవెళ్ల ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎం.జే.ఎఫ్ నాయకులు.

### రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసుల జాప్యం

### జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

### ఎంజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి

**చేవెళ్ల మర్చి 23(నినాదం):**

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం, అప్రజాస్వామికం,ప్రజాస్వామ్యానికి ముప్పు: ప్రభుత్వం, రాజకీయ నాయకులను ప్రశ్నించే గొంతునొక్కడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, పత్రిక స్వేచ్ఛను హరించడమేనని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..చేవెళ్ళ నియోజక వర్గం షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఎంజేఎఫ్ ( మాదిగ జర్నలిస్ట్ ఫోరం ) చేవేళ్ల డివిజన్ కన్వీనర్ మహేష్ ఆశిగారి



జర్నలిస్టులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, వాస్తవాలను వెలుగులోకి తెచ్చే కలం సైనికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం, సమాజంపై ఉందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు సేకరించే రిపోర్టర్లపై భౌతిక దాడులు, బెదిరింపులు, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇదే కోణంలో షాబాద్ మండలంలో దళిత జర్నలిస్టులపై దాడి జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 20 రోజులు కావస్తున్న నిందితులను రిమాండ్ చెయ్యకుండా రాజకీయనాయకులకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. అధికారులు కేసు పురోగతిలో కాలయాపన చేస్తుండటంతో నిందితులు సాక్షులను, ఆధారలను తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండ విధినిర్వహణలో ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుంది. కానీ అదేస్థాయిలో వారు ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిగ్గు తేల్చే నిజాలను ప్రజల ముందుంచుతారు. అలాంటి జర్నలిస్టులపై బెదిరింపులు, నిర్బంధాలు, దాడులు, అపహరణ, హత్యలు లాంటి సంఘటనలు పెరిగిపోతున్నాయని, ఇలాంటి దాడులను ప్రతి ఒక జర్నలిస్టు ఖండించి, మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కో. కన్వీనర్ నర్సాని రమేష్, జర్నలిస్టులు నరేందర్, అమర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ముజ్జుగూడెం గ్రామంలో కూరగాయల పంపిణీ

### అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో....

**పాలేరు మార్చి 23( నినాదం)**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 35 కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎదుటి వారికి సహాయం చేయడం వల్ల వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతామని అన్నారు. మనిషి చిన్న సహాయం కూడా ఇంకొకరి జీవితాన్ని మార్చగలదని అన్నారు. మనిషి మాటలు కాదు పనులే అతని నిజమైన వ్యక్తిత్వాన్ని చూపిస్తాయని అన్నారు. మనిషి జీవితం తాత్కాలికమని అతను చేసిన మంచి పనులు శాశ్వతమని అన్నారు. ప్రతి మనిషి కూడా తనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయం చేయాలని అన్నారు. అభిమానుల సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య సహకారంతో ఈ కార్యక్రమం చేశామని అభిమానుల సంఘం సభ్యులు తెలిపారు. అభిమానుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత, అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలె వెంకటేశ్వర్లు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, అయితనబోయిన రవికుమార్, త్రినేత్ర ఇతర అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని



### అభినందించిన పాఠశాల యాజమాన్యం

**గద్వాల ప్రతినిధి మార్చి 23 (నినాదం)**

ఎర్రవల్లి మండల కేంద్రంలోని: శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థిని హిమబిందు రామాంజనేయులు కూతురు ఎం కె తన్వి 2026 - 27 సంవత్సరానికి గాను నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేసి పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మహిమ శ్రీ లు పూలబొకే, శాలువా, మెమెంటో ఇచ్చి సన్మానించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆనందాన్ని ఇక్కడితోనే వదలకుండా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదిగి మంచి సైంటిస్ట్ గా, డాక్టర్ గా, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతమైన స్థానంలో నిన్ను చూడాలన్నదే మా ఆకాంక్ష అంటూ చిన్నారికి మరియు తల్లిదండ్రులకు మా ప్రత్యేక అభినందనలు అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వీర శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి సురక్షిని, తరగతి ఉపాధ్యాయురాలు సుమయ్య, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
24 మార్చి 2026


# యాసంగి సీజన్‌లో పగడ్బందీగా ధాన్యం సేకరణ

## అధికారులకు జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశం

**గద్వాల బ్యూరో మార్చి 23 (నినాదం)**

2025 –26 యాసంగి సీజన్ లో ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు రబీ యాక్షన్ ప్లాన్ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు.రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్



పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని,అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు, పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ మొగలయ్య,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ త్యాగం మరువలేనిది

## ప్రతి ఒక్కరు త్యాగ మూర్తుల ఆశయాల కోసం పనిచేయాలి.

## భగత్ సింగ్ జయంతి వర్ధంతిని

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి..

## ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్

**చేవెళ్ళ మార్చి 23( నినాదం):-**

భగత్ సింగ్ త్యాగం మరువలేనిది అని ప్రతిఒక్కరు ఆశయాల కోసం పనిచేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమారు అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, 95వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సు లో ఉరుకంబాన్ని ముద్దాడి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వీరుడు భగత్సింగ్ అని అన్నారు. భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం దారుణంగా ఉరితీసిందని వారు మరణించిన అనంతరం యువతరం పెద్ద ఎత్తున బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు ఈ దేశంలోని పేదల బడుగు బలహీనవర్గాల కోసం భగత్ సింగ్ సుగుదేవ్ రాజగురులు ప్రాణాలు అర్పించారని అన్నారు తాను కలలు కన్నా స్వాతంత్రానికి విరుద్ధంగా ప్రస్తుత సమాజంలో పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడ్డారని ధనికులు వందల వేల కోట్లకు పడగలెత్తారని అన్నారు నాణ్యమైన విద్య వైద్యం దొరకక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని డబ్బులు ఉంటే తప్ప పేదలు చదువుకునే పరిస్థితి లేదని విద్య వైద్యం అంగడిలో సరుకుగా మారిందని అన్నారు భగత్ సింగ్ కలలుగన్న సంపూర్ణ స్వరాజ్యం ఇది కాదు అని అన్నారు పేదవాడికి ఉచిత విద్య ,వైద్యం అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్ అధ్యక్ష కార్యదర్శులు, ఇర్ఫాన్ ,చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు , రిశ్వంత్ , చరణ్ గౌడ్, డివిజన్ నాయకులు , విష్ణు కుమార్, నితీష్, నిఖిల్, అక్షయ్, నవీన్లోకేష్, వివేకానంద, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు 18 ఫోన్లు అప్పగింత



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం) :**

నిజామాబాద్ టౌన్–I పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 18 మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి బాధితులకు సోమవారం అప్పగించారు . సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, టౌన్–I పోలీస్ సిబ్బంది సమగ్ర విచారణ చేపట్టి మొత్తం 18 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన అనంతరం, సరైన ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి, సంబంధిత మొబైల్ యజమానులకు పోలీస్ స్టేషన్ లో బాధితులకు ఎస్ హెచ్ ఓ రఘుపతి అందజేశారు. ప్రజల సహకారం, సాంకేతిక వనరుల వినియోగంతో ఇలాంటి సేవలను కొనసాగిస్తామని అయన తెలిపారు.

# పద్మశాలి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా నియామకం

**ఆర్మూర్, మార్చి 23( నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ పద్మశాలి కళ్యాణ మండపంలో ఉగాదిని పురస్కరించుకొని మోర్తాడ్ పద్మశాలి సంఘం సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉగాది రోజున ప్రతి సంవత్సరం మాదిరిగానే పద్మశాలి కళ్యాణ మండప భవనంలో యజ్ఞోపవీతాలు నిర్వహించి, సంఘ సభ్యులకు, పద్మశాలి కుటుంబ సభ్యులకు పచ్చళ్ళు పంపిణీ నిర్వహించారు. ఆనవాయితీగా ప్రతి ఉగాది రోజునే పద్మశాలి సంఘ సభ్యులు సమిష్టిగా కలిసి నూతన అధ్యక్షునిగా జక్కం రవిరాజును మోర్తాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం రెండు రోజుల పద్మశాలి సంఘ సభ్యుల సమక్షంలో నూతన



మోర్తాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు జక్కం రవి, మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగ నిత్యానంద్ సమక్షంలో, మోర్తాడ్ గ్రామ నూతన పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోర్తాడ్ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా జక్కం రవిరాజ్, గౌరవ అధ్యక్షులుగా అంబల్ల సేనాపతి, కార్యనిర్వాహణ అధ్యక్షులుగా భోగ లింబాద్రి, ఉపాధ్యక్షులుగా ఏల్ది నాగభూషణం, నరేందర్ అలియాస్ భూపతి, కార్యదర్శిగా మామిడాల మనోహర్, సహాయ కార్యదర్శిగా భోగ విజయ్ కుమార్, కోశాధికారిగా పోతం రాజేశ్వర్,సలహా సభ్యులుగా సబ్బాని కిషన్, భోగ రవీందర్ అలియాస్ అంకులు, గ్రామ సంఘ సభ్యులుగా మామిడాల వినోద్, గడ్డం దామోదర్, మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగ నిత్యానందులతో మోర్తాడ్ పద్మశాలి నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొని, పదవి ప్రమాణం శ్రీకారం గావించి, బాధ్యతలు చేపట్టారు. మోర్తాడ్ గ్రామ పద్మశాలి సంఘం నూతన నూతన కార్యవర్గ సభ్యులను, పలువురు పద్మశాలి సంఘ సభ్యులు సన్మానించి, అభినందనలు తెలియజేశారు.



### భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఆశయ సాధన కోసం

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్




**చేవెళ్ళ మార్చి 23( నినాదం):-**

కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిడిఎస్సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాపురం రాజేష్ పేర్కొన్నారు.95 వ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ ఆర్మీ ( హెచ్ఎస్ ఆర్ ఏ ) సైమన్ కమిషన్ గో బ్యాక్ ఉద్యమంలో స్కాట్ అనే బ్రిటిష్ అధికారి లాలా లజపతిరాయ్ ని చంపాడు. దీనికి ప్రతీకారంగా పొరపాటున భగత్ సింగ్ స్కాట్ కు బదులు మరొక అధికారి జేపి శాండర్స్ ను చంపారు. ఇది దేశంలో ఒక సంచలనం అయింది. ఈ ఘటన భారత జాతీయ ఉద్యమంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను అగ్రశ్రేణిలో నిలిపింది. ఆనాటి రైతంగాన్ని కార్మికులను యువకులను విద్యార్థులను ఉద్యమంలోకి తీసుకురావడం కోసం నవ జవాన్ భారత్ సభను ఏర్పాటు చేశారు. దీని తదనంతరం కమ్యూనిస్టు పార్టీకి కూడా అనుబంధ సంఘంగా నడిపారు. ఉధృతం అవుతున్న కార్మిక విద్యార్థి రైతంగ ఉద్యమాలు ప్రాబల్యం పెంచుకుంటున్న కమ్యూనిస్టులను అణిచివేయడం కోసం కుట్రపూరితంగా బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్ సేఫ్టీ బిల్, కార్మిక వివాదాల బిల్లులను తీసుకొచ్చింది. దీనికి నిరసన తెలియజేయడానికి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, లు పార్లమెంటు సెంట్రల్ హాల్లో పొగ బాంబులు విసిరారు. దానికి బ్రిటిష్ ప్రభుత్వం వీరిని అక్రమంగా అరెస్టు చేసి 1931 మార్చి 23న ఉరితీసింది. నో నోకి మీసాల నవ యవ్వనంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్, లు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. కులం, మతం, దోపిడీ, అంతరాలు లేని సమాజాన్ని కోరుకున్నారు. ఇంకా ఇలా జిందాబాద్ అని నినదించారు అని అన్నారు. అదేవిధంగా ఎన్నికల హామీలలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి శ్రీకాంత్, సురేష్, అనిల్, రాజేష్, సాయి, తదితరులున్నారు.




### మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**మధిర, మార్చి 23 (నినాదం):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధ్యలలో యాన్యువల్ డే మరియు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీంద్రారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థు లు విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని, తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే కళాశాల అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు అధ్యాప కేతర సిబ్బంది, అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ వేడుకలు వైస్ ప్రిన్సిపల్ జి. అరుణ, మరియు అధ్యాపక బృందం సభ్యులు డాక్టర్. పి. సుజాత, డా. ఎస్. ఇందిర, డా. వి. నాగరాజు, డా. కె. రామకృష్ణ, పి. శ్రీనివాస్, పి. లక్ష్మీనారాయణ, షేక్ ఇమ్రాన్, కే. వెంకటేష్, పి. మాధురి, ఎం. హారిక, ఎస్. జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవ ఫౌండేషన్‌కు తరలింపు



**ఖమ్మం, మార్చి 23(నినాదం ):**

మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవ ఫౌండేషన్ కు తరలించారు. సోమవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని వి వెంకటాయపాలెం వందనం రోడ్ లో35 సంవత్సరాల వయసుగల మతిస్థిమితు లేని వ్యక్తి సంచరిస్తుండగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ స్పందించి వెంటనే సదరు వ్యక్తి సంచరిస్తున్న ప్రాంతానికి వెళ్లి మతిస్థిమితం లేని వ్యక్తిని విచారించగా ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్నాడు అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు అతని పేరు, ఏ ఊరో ,ఏ జిల్లానో, ఏ రాష్ట్రమో తెలియదు ఏమడిగినా గాని ఏమి చెప్పలేని స్థితిలో ఉన్నాడు ఈ మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం ఫౌండేషన్ కి తరలించిన అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు , ఈ దివ్యాంగుడికి సపరియాలు చేసి ,ఆకలి తీర్చి, ఆరోగ్యాన్ని బాగు చేసి అయిన వారి ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగిస్తాము.



### రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో

# నారాయణ విద్యార్థులకు పతకాలు

## విద్యార్థులను అభినదించిన ఏజీఎం శివాజీ పటేల్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):**

నగరంలోని సుభాష్ నగర్ లోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నిజామాబాద్ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు దారం శ్రేయాస్ ( 9తరగతి – ఈ–టెక్నో), దారం సహస్ర (ఈ–చాంప్స్–5 తరగతి) రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు, వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల ఏజీఎం సూర్యవంశి శివాజీ పటేల్ తెలిపారు.ఈ నెల 15 న తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ఆల్ఫోర్స్ ఈ–టెక్నోలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో దారం శ్రేయాస్ ప్రథమ బహుమతి (బంగారు పతకం) సాధించగా, దారం సహస్ర ద్వితీయ బహుమతి (వెండి పతకం) గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఏజీఎం సూర్యవంశి శివాజీ పటేల్ విద్యార్థులను అభినందించి, వారి విజయాలను ప్రశంసించారు. ఈ విజయాలు వారి కఠోర శ్రమ, నిబద్ధత, క్రీడల పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనమన్నారు. అలాగే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. గత సంవత్సరం కూడా ఈ ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కూడా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# కవితా రెడ్డిని సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం) :**

ఐఐహెచ్ఎఫ్ డబ్ల్యూ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కవిత రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా డాక్టర్ కవిత రెడ్డి ని రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 369 రెడ్డి సంక్షేమ సంఘం నిజామాబాద్ అధ్యక్షుడు గాదరి సంజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి అరికెల శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి సలహా దారులు నాగిరెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారంలో

# సర్పంచ్ మర్రి సంధ్య వినూత్న అడుగు

## ప్రజా సమస్యలకు ప్రత్యక్ష వేదికగా “ప్రజాముఖి”

**అశ్వాపురం, మార్చి 23 (నినాదం):**

మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి “ప్రజాముఖి” అని పేరు నామకరణం చేశారు. సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా, పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను నేరుగా కార్యాలయానికి వచ్చి దరఖాస్తుల రూపంలో సమర్పించుకునేలా సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, గ్రామంలోని సమస్యలను తాను స్వయంగా పరిశీలిస్తున్నప్పటికీ, తన దృష్టికి రాని సమస్యలు ఉంటే ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే “ప్రజాముఖి” కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని, అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### రైతు సంబరాలను

# ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**గద్వాల ప్రతినిధి మార్చి 23 (నినాదం)**

అయిజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో సర్పంచ్ మహేశ్వరి సుధాకర్ గౌడ్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీశ్రీ సత్యమాంబ జాతరలో ఏర్పాటుచేసిన రైతు సంబరాల్లో బండలాగుడు పోటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఓబిసి కార్యదర్శి శెక్షావలి ఆచారి, సింగిల్ విండో అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు, మాజీ జెడ్పిటిసి చిన్న హనుమంతు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్ మద్దిలేటిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంబరాలు పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఈ బండలాగుడు పోటీల్లో రైతుల ఉత్సాహం వర్ణించలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిన్న హనుమంతు ,మాజీ సర్పంచ్ భద్రయ్య,మాజీ ఎంపిటిసి బింగిదొడ్డి రాముడు,రఘు గౌడ్, కేకే మల్లేష్, ఉప్పరి బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# పుట్టెడు దుఃఖంతో పది పరీక్షలకు హాజరైన విద్యార్థి

**అమరచింత మార్చి 23, (నినాదం):**

తండ్రి మరణం ఆపైన పదో తరగతి పరీక్షలు అయినప్పటికీ ఆ విద్యార్థి దుఃఖాన్ని దిగమింగుకొని పదవ తరగతి పరీక్షలు రాసిన ఘటన వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. నందిమల్ల ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన హరిజన జలంధర్ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. జలంధర్ కుమారుడు సాగర్ ఈర్లదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. తండ్రి మరణంతో ఆ విద్యార్థి కృంగిపోయాడు అయినప్పటికీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సోమవారం తన పదవ తరగతి పరీక్షను రాశాడు. పరీక్ష అనంతరం విద్యార్థి తన తండ్రి అంత్యక్రియలో పాల్గొన్నారు.



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
24 మార్చి
2026


# సమస్త జీవకోటికి అమృత బిందువులు నీరు

**నీటిని వృధా చేయరాదు, పొదుపుగా వాడుకోవాలి**
**మారి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుచరిత**
**నీరు జీవాధారం.సంరక్షించడం మన కర్తవ్యం**
**నందమూరి నగర్ లో అవగాహన సదస్సు**





**జవహర్ నగర్, మార్చి 23 (నినాదం):** సమస్త ప్రాణకోటికి నీరు జీవనధారమని, నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని మారి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుచరిత అన్నారు. సోమవారం జవహర్ నగర్ లోని నందమూరి నగర్ లో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిలో లభించే అతిముఖ్యమైన సహజ వనరుల్లో నిరు ఒకటని, మానవ ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత అవసరమన్నారు. నీటి ప్రాముఖ్యత, దాని సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న 'ప్రపంచ నీటి దినోత్సవం'గా నిర్వహిస్తారన్నారు. నీటి ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భావి తరాలకు జల వనరులను అందించాలని, నీరు లేకుండా జీవం లేదని, అయినప్పటికీ, మనం నీటిని చాలా నిర్లక్ష్యంగా వాడుతున్నాం. కొన్నిసార్లు అవసరం లేకుండా నీటిని వృథా చేస్తున్నాం. ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. ఇది మనకు ఒక హెచ్చరిక. ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే, రాబోయే తరాలు నీటి కొరతతో బాధపడాల్సి వస్తుందన్నారు.
కాబట్టి, మనం అందరం కలసి నీటి సంరక్షణకు కట్టుబడాలి. చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పు తీసుకురాగలమని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేయాలని, చెట్లను నాటి, నీటి వృథాను తగ్గించాలి. నేడు మారుతున్న వాతావరణ పరిస్థితులు, అడుగంటుతున్న భూగర్భ జలాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ నీటి పొదుపును ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.నీటిని వృథా చేయమని, పొదుపుగా వాడుతామని కమ్యూనిటీ సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ కాలనీ పరిసరాల్లో ప్లకార్డులతో నిర్వహించారు. ఆదర్శవంతమైన కమ్యూనిటీగా ఎదగాలంటే కేవలం నీటి సంరక్షణే కాకుండా, పర్యావరణం, పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా అవగాహన ఉండాలని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్తీక్, జవహర్ నగర్ ఎస్ఐ వేణుమాధవ్, నందమూరి నగర్ కాలనీ అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రాంనర్సయ్య, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి రామచందర్, అలివేలుమంగ, కల్పన, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# గరీబోళ్లను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి

మోహన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు



**జవహర్ నగర్, మార్చి 23 (నినాదం):** గరీబోళ్లను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని పరోపకారమే హితం శరీరమని పరులకు ఉపకారం చేస్తేనే మానవ జన్మ సార్థకమవుతుందని మోహన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ గిరి ప్రసాద్ నగర్ కాలనీలో నివసించే పేద మహిళ దివ్యాంగురాలు ప్రమీల కూతురు జ్యోతి కి ఈనెల 25వ తేదీన పెళ్లి నిశ్చయమవ్వగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో మోహన్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా స్పందించిన ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు సినీ నటుడు మోహన్ బాబు కోఆర్డినేటర్ భాను రెడ్డిని సంప్రదించగా స్పందించిన వాళ్లు జ్యోతి పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్న ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబుని ఆర్థిక సహాయాన్ని అందించిన సినీ నటులు మోహన్ బాబు, భాను రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, జ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ సర్కిల్‌లో 'స్వచ్ఛ సండే'
## చెరువుల ప్రక్షాళనే లక్ష్యంగా భారీ శ్రమదానం



**రాజేంద్రనగర్, మార్చి 22( నినాదం):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్-20 పరిధిలో ఆదివారం "స్వచ్ఛ సండే సరస్సు శుభ్రత" కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక ప్రజలు, అధికారులు స్వచ్ఛంద సేవకుల క్రియాశీల భాగస్వామ్యంతో విజయవం తమైంది.పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు సాయి బాబా నగర్‌లోని మార్సాబాయి కుంట సరస్సు నుండి కాటేదాన్ మెయిన్ రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని 9 చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలను సిబ్బంది, వాలంటీర్లు కలిసి తొలగించారు.డిప్యూటీ కమిషనర్ పిలుపు: "చెత్తను రోడ్లపై వేయకండి"అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య మాట్లాడుతూ, నగరాన్ని స్వచ్ఛంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. ఆయన ముఖ్యంగా రెండు అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు: ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను రోడ్లపై వేయకుండా, కేవలం శానిటేషన్ ఆటో టిప్పర్లకే అందించాలి. అత్తాపూర్ సర్కిల్‌ను 'గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్' లేని ప్రాంతంగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డీఈఈ తిరుపతి, ఏఈఈ ఆశిష్‌లతో పాటు శానిటేషన్, ఎంటమాలజీ విభాగం, ఆర్‌పీలు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ నేపథ్యం
## ముందస్తు బిజెపి నేతల అరెస్ట్



**అల్వాల్, మార్చి 23 (నినాదం):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు చలో అసెంబ్లీ పిలుపు నేపథ్యంలో అల్వాల్ లో బిజెపి నేతలను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకిస్తూ నిరసనకు సిద్ధమైన నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల మాణిక్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మోయి సుజాత, మురళీకృష్ణ, గోపి, అజయ్ రెడ్డి, ఉదయ్, పద్మిని, అజిత్ సాయి పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి
# ముందే అరెస్టులు..

ఇదేనా కాంగ్రెస్ 'ప్రజాస్వామ్యం.. తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 23 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ప్రతిపక్షాలు నిప్పులు చెరుగుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలదీస్తారనే భయంతో ముందస్తు అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడుతున్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు సిద్ధమైన మైలార్‌దేవ్‌పల్లి బిజెపి నాయకుడు తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు:"కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలపై జవాబు చెప్పే ధైర్యం లేదు. అందుకే హౌస్ అరెస్టులతో గొంతు నొక్కాలని చూస్తోంది."ఇటువంటి అరెస్టులకు తాము భయపడబోమని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మృతుడు వెంకటేష్ కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల
## ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, మార్చి 23 (నినాదం):**మౌలాలి సర్కిల్ వినాయక నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిడుగు వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం పిడుగు వెంకటేష్ నివాసానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఆర్థిక సహాయం ను అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి బిబ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల నాగరాజు, సయ్యద్ యూసుఫ్ బాయ్, సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, బాలరాజు యాదవ్, ఆగమయ్య, కపిల్, ఆశా, ఇందిర ప్రియదర్శిని, ధరణి కుమార్, పాండు రంగ చారి, మహేష్, యాది, పాల్గొన్నారు.

### కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయ
## హుండీలో భక్తి పేరుతో..
# నకిలీ నోట్ల కలకలం



**ఎల్బీనగర్, నినాదం :** కర్మన్ ఘాట్ హనుమాన్ ఆల యంలో సోమ వారం హుండీ లెక్కింపులో ఆశ్చ ర్యకర ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో భక్తులు సమర్పి ంచిన నగదు మధ్య డూప్లికేట్ నోట్లు బయటపడటం కలకలం రేపింది. 100, 200, 500 రూపాయల "చిల్డ్రన్ బ్యాంక్" పేరుతో ఉన్న నకిలీ నోట్లు అసలు కరెన్సీతో కలిపి హుండీలో వేయబడినట్లు గుర్తించారు. ఈ ఘటనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పవిత్ర స్థలాల్లో కూడా ఇలాంటి చర్యలు జరగడం బాధాకరమని అంటున్నారు. దీనిపై ఆలయ అధికారులు స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన
## సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు,మార్చి 23 (నినాదం) :** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని 5 వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ, మునుగోడు పట్టణంలో ఎలాంటి డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తామని, పట్టణాన్ని అన్ని విధాలు గా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు దొమ్మాటి రాజు, అబ్బనగోని బాలకృష్ణ,యాసరాని దినేష్, నారగోని జగన్, పందుల లింగస్వామి, బీమనపల్లి కిరణ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్యం నిత్య చైతన్య ప్రవాహం

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**

**హైదరాబాద్, (నినాదం) :**
తెలుగు సాహిత్యం సమకాలీన సమాజాన్ని చైతన్య పరుస్తూనే, భిన్న ప్రవంతులుగా తనదైన ప్రత్యేక అస్తిత్వంతో పయనిస్తుందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు వ్యాఖ్యనించారు. సోమవారం రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో తెలుగు విభాగానికి ముఖ్య అతిథిగా అంతర్జాలం ద్వారా హెచ్‌సియు నుండి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఒకప్పటి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆంధ్ర మహాభారతానికి శ్రీకారం జరిగిందనీ, ఆ పరిసర ప్రాంతాలన్నీ శ్రీనాథుడు తిరిగాడని, పక్కనే ద్రాక్షారామం పవిత్రమైన పుణ్యక్షేత్రానికి సాహిత్యంలో విశేషమైన స్థానం ఉందని, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, కందుకూరి వీరేశలింగం, కుసుమ ధర్మన్న, బోయి భీమన్న, జ్ఞానానందకవి మహా కవులు ఆ ప్రాంతంలోని వారేనని, ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూనే సమకాలీన అస్తిత్వ ఉద్యమాలకు ఓతమిచ్చేలా అక్కడ సాహిత్యం ప్రభవించిందని చర్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివరించారు. మహాత్మా గాంధీ ప్రభావంతో సంస్కరణ ఉద్యమంలో భాగంగా పాద సుబ్రహ్మణ్య శాస్త్రి గొప్ప కథలు రాశారని, వరవిక్రియ వంటి నాటకం కూడా ఆ ప్రాంతం నుండి వచ్చిందని ఆయన వివరించారు. తెలుగులో @2026 సాహిత్యం గురించి




మాట్లాడితే భావ అభ్యుదయ విప్లవ దళిత, స్త్రీవాద, మైనారిటీ, ప్రాంతీయ వాద, డయాస్పోరా సాహిత్యాలు తెలుగు సాహిత్యాన్ని సంపన్నం చేశాయని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో వివిధ విశ్వవిద్యాలయాల నుండి ఆచార్య జి.లక్ష్మీకాంతరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య ఎస్.వి.ఎస్.ఎస్.ఎన్.రాజు, డా.ఎం.మధు, శ్రీ భరత్ గుప్త, డా.సిహెచ్.కృష్ణ, డా.పి.వి.కృష్ణాజి, కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ, ఆచార్య జి.వి.రత్నాకర్, ఆచార్య శేషుబాబు, డా.సుంకర గోపాల్, సదస్సు కన్వీనర్లు డా.ఎన్.లక్ష్మి, డా.ఎన్.వి.రమణ, డా.ఎన్.సుజాత, షహజాదీ. బేగమ్, డా.కె.శ్రీదేవి తదతరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో
# ప్రభుత్వ తప్పిదాలను అరికట్టలేరు

**అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లో నిరసన పాల్గొన్న**
**గాజుల రామారం మాజీ కార్పొరేటర్, తెలంగాణ**
**మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి.**
**అసెంబ్లీ గేటు వద్ద**
**నిరసన వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు**





**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం) :** కాంగ్రెస్ సర్కార్ వైఖరికి వ్యతిరేకంగా అసెంబ్లీ సాక్షిగా కాషాయసేనలు శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందంటూ గర్జించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన బిజెపి శ్రేణులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు తో సహా పలువురు బిజెపి నేతలను అరెస్టు చేయడం అప్రజా స్వామీకమని గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాష్ట్ర మున్సిపల్ సెల్ బిజెపి కో కన్వీనర్ రావుల శేషగిరి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలుపడం నేరమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్య రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి మొండిచేయి చూపడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో చూపిన విధంగా ప్రజలకు ఇచ్చిన "6 గ్యారంటీలు ఎక్కడ?" అంటూ అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ బిజెపి నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి శ్రేణులు రాజీలేని పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోసపూరిత హామీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను కాషాయ సేన ఎండబెడుతూనే ఉంటుందని పేర్కొన్నారు.పేదల బతుకులతో ఆడుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి శ్రేణులు విశ్రమించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నాయకులు దాసి నాగరాజు, సుబ్బారావు,రచ్చ చక్రధర్, బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
24 మార్చి
2026


# వ్యవసాయ యాంత్రీకరణతో రైతుల ఆదాయం

**పెంపు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ఫార్మ్ మెకనైజేషన్ తేనెటీగల పెంపకం పథకాలపై కలెక్టర్ సమీక్ష**



**సంగారెడ్డి బ్యూరో , మార్చి 23 ( నినాదం ):** జిల్లాలో రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకతలో గణనీయమైన వృద్ధి సాధించేందుకు ఫార్మ్ మెకనైజేషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి (=ాణ), తేనెటీగల పెంపకం పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖల అధికారులతో జిల్లాలో అమలవుతున్న ఫార్మ్ మెకనైజేషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి, తేనెటీగల పెంపకం కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన ఫార్మ్ మెకనైజేషన్ లక్ష్యాలను వేగంగా సాధించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిని పరిశీలించి, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు (ఖజం) వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పురోగతి సాధించాలని, రైతులను యాంత్రీకరణ వైపు మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా మినీ ట్రాక్టర్లు, పవర్ వీడర్స్, పవర్ టిల్లర్స్, బ్రష్ కట్టర్స్, పవర్ స్ప్రేయర్స్ వంటి యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 97 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. వర్షాధార ప్రాంతాల అభివృద్ధి (=ాణ) పథకం ద్వారా రైతుల ఆదాయం పెంపు, ఆహార భద్రత, వ్యవసాయ ఉత్పాదకత మెరుగుదల లక్ష్యంగా సమగ్ర వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తున్నామని , ఈ పథకాల అమలులో వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్‌డీఏ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. తేనెటీగల పెంపకం (దీవవ ఖవవజూఅఅ్ర) కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని, ఎక్కువ మంది రైతులకు బీహైవ్ యూనిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కమర్షియల్ స్థాయిలో తేనెటీగల పెంపకం యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలను ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రోత్సహించాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ ఏపీడి సూర్యారావు, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, పాల్గొన్నారు.

# మహానుభావుల జీవితాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలి

**మానవసేవే మాధవసేవ గ్రూప్ అధ్యక్షులు కుమ్మరి రాజు**

**విప్లవ వీరుడు భగత్ సింగ్, కవి సిద్ధప్ప వరకవి స్మృతిలో ఘన నివాళి**



**మల్కాజిగిరి, మార్చి 23 (నినాదం) :** మానవసేవే మాధవసేవ గ్రూపు ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ లోని వీధి నెం. 28 లో విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి, తెలంగాణ తొలి సమాజ కవి సిద్ధప్ప వరకవి 42వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఇద్దరు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుమ్మరి రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ త్యాగం, సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన సిద్ధప్ప వరకవి సాహిత్య సేవలను, మహానుభావుల జీవితాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని, వారి జయంతులు, వర్ధంతులు నిర్వహించడం వల్ల సమాజంలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి, సాంబరాజు, భాస్కర్, మహేష్ ముదిరాజ్, చైతన్య , భారత్ పాల్గొన్నారు.

# ఆర్య క్షత్రియ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట మార్చి 23,(నినాదం) :** కొండపాక జిల్లా మండలం ఆరెపల్లి గ్రామ ఆర్య క్షత్రియ సంఘం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షులు గా ఇంగల శ్రీనివాస్ (ఐలయ్య) ఉపాధ్యక్షులుగా కుసుంబ నరేందర్ కోశాధికారి గా లింగాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి లింగాల సురేష్ సలహాదారులుగా వాసరి తిరుపతిరావు సావిలి పురుషోత్తం కొండ్ర ముత్యంరావు ఈ కార్యక్రమంలో మాజీ సంఘం అధ్యక్షుడు ఇగాల ముత్యంరావు కొండపాక మండల ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు బూరుగుల సురేందర్ రావు, సావిలి బాపూరావు బూర్గుల నరేంద్రరావు అనిల్ లడే ముత్యంరావు రాజు నాల్గమ్ యాదగిరి ఆర్య క్షత్రియ సంఘం కులస్తులు పాల్గొన్నారు

# పద పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి బ్యూరో, మార్చి 23 ( నినాదం ) :** సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో గల శ్రీ సాయి కృష్ణ హై స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, హాల్ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా చర్యలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించా ల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు పరీక్షా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేని వ్యక్తులను, ము ఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించ రాదని సూచించారు. విద్యార్థులు ఎలాం టి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళి

**తారా కళాశాలలో షహీద్ దివస్ నిర్వహణ**




**సంగారెడ్డి బ్యూరో, మార్చి23 (నినాదం) :** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో ఎన్ఎస్ ఎస్ విభాగాలు మరియు జువాలజీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్) ఘనంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 23న దేశవ్యాప్తంగా షహీద్ దివస్‌ను నిర్వహిస్తామని తెలిపారు. భారతమాత స్వాతంత్ర్యం కోసం వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి అశవులు బాసినారని, అటువంటి మహనీయులు అందరికీ ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. అమరవీరుల నిస్వార్థ సేవలు, ప్రాణత్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని అన్నారు. వారి ఆశయాలను సాకారం చేయడానికి నేటి యువత ఉన్నత లక్ష్యాలతో సామాజిక సేవ, దేశ సేవలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ సిహెచ్ జోస్నా, అధ్యాపకులు మిథున్ కుమార్ రాథోడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్‌లో దోమల నివారణకు చెరువుల్లో
# గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలి

**ఆకుల సతీష్**







**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పలు చెరువుల్లో పెరుగుతున్న దోమల సమస్యపై స్థానిక ప్రజలు, నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. పాపయ్య కుంట, తురక చెరువు, బాచుపల్లి పెద్ద చెరువు, మేడికుంట, పత్తికుంట వంటి చెరువుల్లో సమీప కాలనీల నుండి (డ్రైనేజ్) మురుగు నీరు చేరడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారింది. మురుగునీటితో దుర్గంధ భరితంగా మారడంతో పాటు చెరువులనిండా గుర్రపు డెక్క (వాటర్ హైసింత్)తో కప్పుకుపోవడంతో దోమల సంఖ్య విపరీతంగా పెరిగి, ప్రజలు రాత్రిళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చెరువుల నీరు ప్రగతి నగర్‌లోని అంబేర్ చెరువులో కలవడం వల్ల ప్రగతి నగర్, నిజాంపేట్, హైదర్‌నగర్ ప్రాంతాల్లో దోమల సమస్య మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ఆకుల సతీష్ వినతిపత్రం అందజేసినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు అందించిన వినతి పత్రంలో ఆకుల సతీష్ క్రింది అంశాలను కోరారు. వాటిలో చెరువుల్లోని గుర్రపు డెక్కను తక్షణమే తొలగించడం, ఐదు చెరువుల అభివృద్ధికి నిధులు కేటాయించడం, డ్రైనేజ్ నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ వ్యవస్థ ఏర్పాటు ఎస్టిపి (ూ్‌ూ)ల ఏర్పాటు, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి ద్వారా చెరువులను శుభ్రమైన నీటి వనరులుగా మార్చడం వంటి చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు అంబేర్ చెరువు, తురక చెరువుల అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపినట్లు ప్రకటనలో వివరించారు. దోమల నివారణ కోసం గుర్రపు డెక్క నియంత్రణకు రసాయన స్ప్రేలు చేపడతామని హామీ ఇచ్చారని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ సభ్యులకు వాటర్ క్యాన్లు, ఖాకీ షర్టుల పంపిణీ



**కోదాడ,మార్చి 23(నినాదం):** కోదాడ సంత అడ్డా యూనియన్ సభ్యుల సమక్షంలో అశోక్ లేలాండ్ కొత్త వాహనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు మూడు వాటర్ క్యాన్లు, డ్రైవర్లు, ఓనర్లకు ఖాకీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పి. శ్రీను, బత్తుల రామకృష్ణ , వేముల రాము, పి. సైదులు, పి. గోపి, చింత నాగేశ్వరావు, శ్రీరామ్ కృష్ణ, కే. లింగబాబు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**కన్యగారి నర్సింహ్మారెడ్డి**



**రాజేంద్రనగర్, మార్చి 23 (నినాదం):** అఖిల భారత యువజన సమైక్య రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఏ.ఆర్. దేవరాజ్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ా౫ఖీ మాజీ ప్రధాన కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి హాజరై, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకులను గడగడలాడించి, దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. కుల, మత రహిత, అవినీతి లేని భారతాన్ని నిర్మించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ఆ లక్ష్య సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలు సృజనాత్మకత వైపు మళ్లాలని ఆకాంక్షించారు. మతోన్మాద రాజకీయాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు. పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు.

**డ్రగ్స్‌కు వద్దు.. స్పోర్ట్స్ ముద్దు"**

జిల్లా వ్యాప్తంగా ఆధ్వర్యంలో యువజనోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలతో పాటు వ్యాసరచన, చిత్రలేఖనం, రక్తదాన శిబిరాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ా౫ఖీ మండల నాయకులు పి. రాణి, ఎన్. శ్రీనివాస్, డి. శ్రీనివాస్, మహేందర్, గంగారం, మంగ, సునీత, వి. మల్లేష్ మరియు సిపిఐ రాజేంద్రనగర్ కార్యదర్శి జి. సత్యం తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల విప్లవ స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్**



**ఎల్ బినగర్, నినాదం:** భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల విప్లవ స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం అని పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్ అన్నారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) దిల్ సుఖ్ నగర్ కార్యవర్గం ఆధ్వర్యంలో విప్లవ స్వాతంత్ర సమర యోధులైన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమం స్థానిక దిల్ సుఖ్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యులుగా పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మంద నవీన్ హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు . అనంతరం మాట్లాడుతూ..బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు జెండెత్తి,విప్లవన్ని రగిలించి, భారతదేశ స్వాతంత్ర పోరాటానికి సోషలిజన్ని జోడించి స్వేచ్ఛ,సమానత్వం సార్వభౌమత్వంతోపాటు ఎలాంటి దోపిడి,పీడన లేని స్వాతంత్రానికై భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు తమ విలువైన ప్రాణాలను తునాప్రాయంగా వదులుకున్నరన్నారు. తెల్ల వాడు పోయి నల్ల వాళ్ళు అధికారాన్ని చేపట్టి అదే అధిపత్య అహంకారాన్ని ప్రదర్శిస్తే అది అధికార మార్పిడే తప్ప స్వాతంత్రం కానే కాదన్నారని గుర్తు చేసారు. 1919 ఏప్రిల్ 13 నా జరిగిన జాలియాన్వాలాబాగ్ దుర్ఘటణ భగత్ సింగ్ ను కలిచివేసింద్యాన్సర్,ఈ దుర్ఘటణలో అమరులైన వారి రక్తపు మట్టిని సీసాలో తీసుకొని దాన్నిచూస్తూ తనలో తాను నిత్యం పోరాట జ్వాలాకు గురౌతు,బ్రిటిష్ వలస పాలనను తుదిముట్టిం చడానికి కంకణబద్దుడై హిందూస్తాన్ రిపబ్లికాన్ ఆర్మీ ని స్థాపించి మిలిటెంట్ పోరాటాలు చేసిన గొప్ప దేశభక్తి చరిత్ర కలిగిన వారన్నారు. ఈ పోరాటంలో యువకులను,కార్మికులను, మహిళలను,విద్యార్థులను భాగస్వామ్యం చేయుట కొరకు నవ జవాన్ భారత్ సభను ఏర్పాటు చేసారన్నారు,తదనంతరం కమ్యూనిస్ట్ పార్టీకి అనుబంధ సంఘంగా కూడ నడిపారన్నారు,ఈ ఉద్యమనికి కమ్యూనిస్ట్ లు తొడవ్వడంతో ఉద్యమం ఉధృత రూపంగా మారుతున్న సందర్భన్ని గమనించిన బ్రిటిష్ పాలకులు అణిచివేయడానికి పబ్లిక్ సెఫ్టి బిల్ తీసుకురగా,ఈ బిల్లును వ్యతిరేకిస్తూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు పార్లమెంట్ సెంట్రల్ హాల్లో పొగ బాంబుతో తమ నిరసనను వ్యక్తం చేస్తూ గో బ్యాక్ బ్రిటీషర్స్,ఇంక్విలాబ్ జిందాబాద్ అంటు నినాదలు చేయగా,బ్రిటిష్ ప్రభుత్వం ఈ నిరసనను నిరంకుశంగా అణిచివేసి భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లను అరెస్టు చేసి 1931 మార్చ్ 23వ తేదీన ఉరి తీసి బ్రిటిష్ పాలకులు ఈ పాపాన్ని ముటకట్టుకున్నరన్నారు. నేటి యువత అలాంటి మహోన్నతమైన పోరాట స్ఫూర్తిని ఎత్తిపట్టి,వీరి పోరాట పటిమను నెమరేసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవాలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలు,కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు,యావత్తు భారతదేశ ప్రజానీకానికి వ్యతిరేకంగా చేస్తున్నా చట్టాలను తిప్పికొట్టి,భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు కాంక్షించిన సమాసమాజ స్థాపనకై పోరాటాలు చేయాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. కావున అలాంటి సమాసమాజ స్థాపనకై జరిగే పోరాటల్లో భాగస్వామ్యం కావాలని యువతకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి ఆసిఫ్ దిల్ సుఖ్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు నాగరాజు,సహాయ కార్యదర్శి గౌస్,కోశాధికారి మతిన్,లోకేష్ సభ్యులు సత్విక్, అఖిల,రమ,స్రవంతి రాజు,చిట్టీ పాల్గొన్నారు.

# సిఐటియు కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భారీ ర్యాలీ

**మతోన్మాదానికి, సామ్రాజ్యవాదానికి, యుద్ధోన్మాదానికి, వ్యతిరేకంగా ర్యాలీ**

**భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ**




**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం) :** భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య మాట్లాడుతూ మార్చి 23 షాహీద్, భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ లు తమ ప్రాణాలను దేశం కోసం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరే కంగా తృణ ప్రాయంగా అర్పించిన రోజు అని తెలిపారు. అంతరాలు, వివక్షతలు ,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఉరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ లు మనకు దూరమైన రోజని ఆవేదన వ్యక్తం చేశారు. మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యులు, కార్మికులు, రైతులు ప్రతి ఒక్కరూ దోపిడీ రహిత సమాజంలో జీవించడమే భగత్ సింగ్ ఆశయమని, వారి ఆశయాల కొనసాగింపులో ప్రజలను దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తులకు, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురువులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవదానం, గోపి, తిమ్మప్ప, ఆంజనేయులు, దుర్గా నాయక్, మల్లారెడ్డి, సాధులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

మంగళవారం, తెలంగాణ

24 మార్చి 2026

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం


## ఎస్సీ కార్పొరేషన్ దరఖాస్తు గడువు పొడిగించాలని వినతి

### నల్లబెల్లి నుంచి కలెక్టర్‌కు ప్రతినిధుల విజ్ఞాపన



**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కార్పొరేషన్ రుణాల కోసం నిర్ణయించిన గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులు దరఖాస్తు చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గడువును పొడిగించాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ద్వారా విజ్ఞాపన పత్రం పంపినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని 13 మండలాలకు చెందిన అభ్యర్థులు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఈ నెల 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని అధికారికంగా ప్రకటించారని చెప్పారు. అయితే, అవసరమైన కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు పొందడంలో మండల రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయాల్లో ఆలస్యం జరుగుతోందని వివరించారు. ఈ కారణంగా అనేక మంది అర్హులైన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని, ఇది నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ పథకం అమలులో ఇలాంటి సాంకేతిక అడ్డంకులు ఉండకూడదని సూచించారు. అర్హులైన ప్రతి అభ్యర్థికి అవకాశం కల్పించాలంటే దరఖాస్తు గడువును తక్షణమే పొడిగించాలని, అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రకటించిన యూనిట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. దీంతో మరింత మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లక్ష్యానికి చేరాలంటే అవి సులభంగా అందుబాటులో ఉండే విధంగా అమలు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం, బిక్షపతి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులతో ప్రజాస్వామ్యానికి ముప్పు

### బీజేపీ నేతల నిర్బంధంపై ఆగ్రహం

### నల్లబెల్లిలో వినయ్ గౌడ్ విమర్శలు



**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్నిఅడ్డుకునేందుకు బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. ఈ చర్యలు ప్రభుత్వం ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మండలంలో జరిగిన పరిణామాలపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపుమేరకు నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు చేపట్టారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడి హక్కు కాగా, దానిని అడ్డుకోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురిచేయాలని,ప్రయత్నించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని,వ్యాఖ్యానించారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం గత రెండేళ్లుగా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, మహిళలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్ల సమస్యలను కూడా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన'ఆరు గ్యారంటీలు 13 డిక్లరేషన్లు 420 వాగ్దానాలు అమలులో ఎటువంటి పురోగతి కనిపించడంలేదని అన్నారు. ప్రజలకు 100 రోజుల్లో అభివృద్ధి చూపిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అవినీతి, కమీషన్లు, అరాచకాల పాలనగా మారిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజాయు సమస్యలపై బీజేపీ ఎప్పటికప్పుడుపోరాడుతుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కఠినంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## చిన్నారి మృతితో నల్లబెల్లిలో విషాదఛాయలు

### నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, సంఘ నేతలు



**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నర్సంపేట డివిజన్‌కు చెందిన విలేకరి బూర వేణు పెద్ద కుమార్తె భువన అనారోగ్యంతో మృతి చెందడంతో నల్లబెల్లి ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ విషాద ఘటనపై వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మృతురాలి నివాసానికి వెళ్లి భువన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్న వయసులోనే భువన మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబానికి ఇది తీరని లోటని, ఈ క్లిష్ట సమయంలో సమాజం మొత్తం అండగా నిలవాలని సూచించారు. భువన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఏబీఎన్ జిల్లా స్టాఫర్ దొంతు నవీన్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండల అధ్యక్షుడు జనగాం మల్లికార్జున్ గౌడ్, మచ్చిక నర్సయ్య గౌడ్, తోటకూరి సదానందం గౌడ్, బూర అనిల్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, గోడిశాల కిరణ్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, బూర కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## మహాదేవపూర్, పలిమెల మండలాలలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



**మహదేవపూర్ మార్చి 23, (నినాదం):** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్, పలిమెల మండలాలలో పర్యటించారు. పలిమెల మండలం పంకెనలో సమ్మక్క గట్టయ్య యాదవ్ కుమారుడి వివాహం ఇటీవలజరగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు, మహాదేవపూర్ మండలం పెద్దంపేట లో ఇటీవల మాజీ సర్పంచ్ సత్యసాగర్ తల్లి మరణించక ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, ఆలం సత్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, జక్కు రాకేష్, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీమ్ ఖాన్‌తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడపల్లి చెరువుకట్టపై సత్తియాడి పూజల సందడి

### భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం

### జాతర వాతావరణం నెలకొల్పిన వేడుకలు

### ఎమ్మెల్యే, ఎంపీ పాల్గొని ప్రత్యేకపూజలు



**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని మేడపల్లి చెరువుకట్ట వద్ద సత్తియాడి (లక్ష్మీ దేవమ్మ) పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గిరిజన సంప్రదాయాలకుఅనుగుణంగా జరిగిన ఈ పూజలు జాతరను తలపించేలా ఉత్సాహభరితంగా సాగాయి. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవమ్మను దర్శించుకున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకుని నైవేద్యాలు సమర్పించారు. గిరిజనులు సంప్రదాయ వేషధారణలో పాల్గొనడం, స్థానిక ఆచారాలు పాటించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ హాజరై లక్ష్మీ దేవమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలనుతెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గిరిజన సంప్రదాయాలు, ఆచారాలు మన సంస్కృతికి ప్రతీకలని పేర్కొన్నారు. ఈ సంప్రదాయాలను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సంస్కృతి వారసత్వాన్నిఅందించవచ్చని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గిరిజన సోదర సోదరీమణులు, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకులు, మాలోత్ మోహన్ తదితర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో చెరువుకట్ట ప్రాంతం కిటకిటలాడగా, పూజా కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలోవిజయవంతంగా ముగిసింది.

# యువత ముందుకు వస్తేనే.. విప్లవవీరుల ఆశయాల సాధన

- నల్లబెల్లిలో ఘనంగా భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి




**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను నేటి యువతరంకొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రం నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం జరిగిన 95వ వర్ధంతి కార్యక్రమంలో ఈ ముగ్గురు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయనమాట్లాడుతూ, చిన్న వయసులోనే సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై స్పష్టమైన దృక్పథం ఏర్పరచుకొని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సవాల్ చేసిన వీరుల త్యాగాలు అపూర్వమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష సామ్రాజ్యవాదం తగ్గినప్పటికీ, పరోక్ష రూపంలో అది మరింత విస్తరిస్తోందని ఆయన విమర్శించారు. అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, వారి సహజ వనరులపై ఆధిపత్యం సాధించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వెనిజులా, ఇరాక్, లిబియా, పాలస్తీనా, ఇరాన్ దేశాలపై జరుగుతున్న పరిణామాలు దీనికి నిదర్శనమని అన్నారు. దేశీయంగా కూడా పాలక వర్గాలు ప్రజల అవసరాల కంటే కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. యుద్ధ మేఘాలు కమ్ముకున్న సందర్భంలో గ్యాస్ ధరలు పెంచడం ప్రజలపై భారమైందని, ఇది సామాన్యుల కంటే పెద్ద కంపెనీలకు మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. నేటి యువత పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాజకీయ పార్టీలు అమలు చేయడంలో విఫలమవుతున్నాయని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం, సమానత్వం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ కలలు ఇంకా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటంతో పాటు ప్రకృతి వనరులు ప్రజలందరికీ అందేలా చేయడం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను సమానంగా కల్పించడం కోసం యువతరం కుల, మత, రాజకీయ భేదాలను అధిగమించి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి, మామిండ్ల చిన్న ఐలయ్య, మనుగొండ ప్రసాద్, బి. మల్లయ్య, కనకం సాల్మన్, పొడేటి సాల్మన్, కోడూరు శ్రీనివాస్, కోడూరు సిద్ధూ, కొండి సదయ్య, పరికి ఆనందం, అల్లెరాజు భాష, బోయిన సమ్మయ్య, మర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి (టీబీ)పై అవగాహన

- ఆరోగ్యమే మహాభాగ్యం
- డా.సుధారాణి



**పెబ్బేరు మర్చి 24 (నినాదం):** ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన వ్యాధుల్లో క్షయవ్యాధి (టీబీ) ఒక్కటి. ఈ వ్యాధిపై అవగాహన పెంచడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం. ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ దినోత్సవంగా నిర్వహిస్తారు. 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను కనుగొన్న రోజు గుర్తుగా ఈ దినాన్ని జరుపుకుంటారు. క్షయవ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేసే అంటువ్యాధి. ఇది గాలిమార్గంలో ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. టీబీ ఉన్న వ్యక్తి దగ్గు, తుమ్ము చేసినప్పుడు సూక్ష్మజీవులు గాలిలోకి చేరి ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుంది.

**టీబీ లక్షణాలు:** మూడు వారాలకు పైగా కొనసాగుతున్న దగ్గు జ్వరం, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో బరువు తగ్గడం రాత్రిపూట చెమటలు పడటం అలసట, బలహీనత ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి. క్షయవ్యాధి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వైద్యుల సూచించిన మందులను పూర్తిగా, సమయానికి తీసుకోవాలి చికిత్స మధ్యలో ఆపకూడదు దగ్గు వచ్చినప్పుడు నోరు, ముక్కు మూసుకోవాలి ఇతరులతో చాలా దగ్గరగా ఉండకుండా జాగ్రత్త పడాలి. పోషకాహారం తీసుకోవాలి, శరీరాన్ని బలంగా ఉంచాలి. ఇంటిని పరిశుభ్రంగా, గాలి సరిగా వెళ్లేలా ఉంచాలి. క్షయవ్యాధి రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: పోషకాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి టీబీ బాధితులతో సన్నిహితంగా ఉండేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి దగ్గు, తుమ్ము చేసే సమయంలో మాస్క్ ఉపయోగించాలి నివాస స్థలంలో గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలి చిన్నపిల్లలకు (బీసీజీ) టీకా వేయించడం అవసరం. క్షయవ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి. అయితే, ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, జాగ్రత్తలు చాలా ముఖ్యం. ప్రజలలో అవగాహన పెంచి, సమాజాన్ని టీబీ రహితంగా మార్చడం మన అందరి బాధ్యత. ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే క్షయవ్యాధిని సులభంగా ఎదుర్కొనవచ్చు.

# నిరంతర సాధన చేస్తేనే ఉన్నత లక్ష్యాలకు చేరువ

- ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి




**కోదాడ,మార్చి 23(నినాదం):** విద్యార్థులు పట్టుదలతో నిరంతర సాధన చేస్తే ఉన్నత స్థానాలకు ఎదిగి రాణించవచ్చని కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదస రాణి మేడం అన్నారు. సోమవారం కళాశాలలో జూనియర్ విద్యార్థులు డిగ్రీ సీనియర్ విద్యార్థులకు ఇచ్చి న ఫేర్వెల్ డే కార్యక్రమం లో అమె మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలు కావడానికి నిర్దిష్ట ప్ర ణాళికతో ముందుకు వెళ్లా లని కష్టపడి ప్రయత్నిస్తే సాధించ లేనిదేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి సైదిరెడ్డి, డాక్టర్ నాగిరెడ్డి, నిర్మల కుమారి, ఫ్రాన్సిస్, జి సైదులు, వెంకటేశ్వర రెడ్డి, శ్రీలత, ఎస్ ఎం రఫీ, పల్లపాటి సైదులు, టీ.రాజు, కేలోతు సైదులు, సైదమ్మ, సుమలత, కేశవర్ధన్ గౌడ్, శ్రీలక్ష్మి, మల్లయ్య, సునంద, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు...

**కళాశాలలో ఉద్యోగ మేళా....**
కేఆర్ఆర్ ఆర్ట్స్ ఌ సైన్స్ కళాశాలలో 24 మార్చి 2026 మంగళవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. హడాస రాణి ప్రకారం, ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, మరియు నిరుద్యోగులు ఈ ఉద్యోగ సమ్మేళనంలో పాల్గొనవచ్చు. ఈ జాబ్ డ్రైవ్‌లో ఐటీ మరియు నాన్-ఐటీ రంగ కంపెనీలు పాల్గొనబోతున్నాయి. పాల్గొనే వారు 4--5 సెట్లు రిజ్యూమ్‌లు తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ మేళా, విద్యార్థులు మరియు ఉద్యోగార్థులకు నూతన అవకాశాలను అందించే మంచి వేదికగా నిలుస్తుందనేది అధికారులు భావిస్తున్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలి

- మునిసిపల్ ఛైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు

**కోదాడ ,మార్చి 23(నినాదం):** కోదాడ పట్టణంలో వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలనీ కోదాడ మున్సిపల్ ఛైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ మునిసిపల్ పరిధిలోని 21 వార్డులో మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులను కమీషనర్ రమాదేవి, కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. వేసవి లో నీటి సరఫరా సమస్యల పై మునిసిపల్ నీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పైప్ లైన్ లీకేజీ లు రిపేర్ లపై వెంటనే స్పందించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే వార్డు ల్లో వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కమిషనర్ కు ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న బోర్లు గుర్తించి మరమ్మత్తులు చేయాలన్నారు. పట్టణ ప్రజలు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా తన దృష్టి కి తేవాలన్నారు. సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి సహరకారం తో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## మహిళలకు న్యాయం చేయని బడ్జెట్

### హామీలు గాల్లో.. కేటాయింపులు కాగితాలపైనే..

### నల్లబెల్లిలో ఏఐఎఫ్‌డబ్ల్యూ ఆగ్రహం



**నల్లబెల్లి, మార్చి 23 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ మహిళల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు)వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ తీవ్రంగా విమర్శించారు. మహిళ సాధికారత పేరుతో హామీలు ఇస్తూనే, బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తుందని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మహిళల కోసం కేటాయించాల్సిన నిధులు గణనీయంగాతగ్గించబడ్డాయని తెలిపారు. మహిళా సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన ఆర్థిక బలం లేకుండా కేవలం ప్రకటనలకే పరిమితమవడంఆందోళనకరమని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో మహిళలకు కేటాయించిన మొత్తం సుమారు 8 నుంచి 10 శాతం మాత్రమే ఉండటం, మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్న నేపథ్యంలో చాలా తక్కువగా ఉందని విమర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయింపులు గత ఏడాదితో పోలిస్తే స్వల్పంగా మాత్రమే పెరగడం గమనార్హమన్నారు. మహిళల ఉపాధి, ఆరోగ్యం, విద్య, భద్రత వంటి కీలక రంగాల్లో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం బడ్జెట్‌లోని లోపాలను బహిర్గతం చేస్తోందన్నారు. మహిళల భద్రతకు కీలకమైన షీ టీమ్స్, పోలీస్ వ్యవస్థ బలోపేతానికి తగిన నిధులు కేటాయించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎటువంటి స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకుండా ఉండటం ప్రజల్లో నిరాశను కలిగిస్తోందన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక విధానాలు రూపొందించి, తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళ సాధికారత నిజంగా అమలులో కనిపించాలంటే బడ్జెట్‌లో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జమున, యామిని, కోమల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో అరీవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ శిబిరాన్ని హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కంటి పరీక్షల శిబిరం ఉదయం 9 గంటలకు, సింగరేణి కమ్యూనిటీ హాల్, బస్టాండ్ పక్కన నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వారి ప్రాణ భద్రతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని,. డ్రైవర్లు తమ కంటి చూపును పరీక్షించుకొని అవసరమైన చికిత్స పొందేందుకు ఇది మంచి అవకాశమని వారు తెలిపారు. జిల్లాలోని ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లు అందరూ ఈ శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, మార్చి 23 (నినాదం) :** వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్త కాటారం నారాయణ రెడ్డి వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆయన కాటారం నారాయణరెడ్డిని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న పలువురు రోగులను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కే.మాణిక్యం, హేమంత్ ముదిరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, నాగరాజు తదితరులు ఉన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
24 మార్చి 2026

## చేనేత సమస్యలపై ఇందిరాపార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

**రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్**



**మునుగోడు, మార్చి 23 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఈ నెల 23, 24, 25 తారీకులలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం నాయకులు మునుగోడు పట్టణ కేంద్రంలో సోమవారం పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, చేనేత కార్మిక సంఘం నాయకుల సమక్షంలో, పత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, చేనేతల సమస్యలపై ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మునుగోడు చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు, మునుగోడు పట్టణ అధ్యక్షులు చిలుకూరి మధు, పట్టణ కార్యదర్శి కర్నాటి రాజు, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల అశోక్, గుర్రం రాందాస్, గంజి నరేందర్, సింగం కృష్ణయ్య, సింగం గిరి, సింగం వెంకటేశం, మిరియాల మారయ్య, మరియు మునుగోడు చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల



**వనపర్తి ప్రతినిధి,మార్చి 23 (నినాదం):** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్ట శ్రీనివాస్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఇటీవల మృతి చెందారు. సోమవారం దశదినకర్మ కార్యక్రమం ఉండడంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లారు. విట్ట శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి లు ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి,మార్చి 23 (నినాదం):** పెద్దమందడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మకూర్ పురుషోత్తం రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు జగదీష్ రెడ్డి, సేనాపతి, మొగులయ్య, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సుఖేందర్ రెడ్డి, సత్యనారాయణ, జంగం రమేష్, గోవర్ధన్ రెడ్డి, కుమ్మరి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## అమరచింతలో ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు



**అమరచింత, మార్చి 23, (నినాదం):** అమరచింత మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సైన్స్ రంగం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే రాఘవ డివైఎఫ్ ఐ జిల్ల నాయకులు చంటి ,సెన్స్ రంగ జిల్లా ఉపాధ్యక్షుడు అదం సార్ మండల కార్యదర్శి రవి మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 బిబి 1931 మార్చి 23న భారత స్వతంత్ర సమరంలో అత్యత్య ప్రభావంతమైన యువ విప్లవకారుడు విప్లవం వర్ధిల్లాలి అనే నినాదంతో యువతలో స్వతంత్ర కాశీక్షను రగిలించాడు అన్నారు సాండర్స్ హత్య సెంట్రల్ అసెంబ్లీ బాంబు దాడి కేసుల్లో 23 ఏళ్ల వయసులో మార్చి 23 1931 రాజ్ గురు సుఖదేవ్ లతో కలిసి ఉరితాడును ముద్దాడిన అమరవీరుడు అని అన్నారు భగత్ సింగ్ కేవలం విప్లవకారుడు మాత్రమే కాదని గొప్ప రచయిత మేధావి సోషలిస్టు భావాలు కలవాడు దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని అన్నారు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి వ్యక్తి భగత్ సింగ్ ప్రజల్లో విద్యార్థి యువకుల్లో గుండెల్లో నిలిచిపోయాడని అన్నారు భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి పోరాటాలు చేస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎ? ఎఫ్ నాయకులు రమేష్ సంజయ్ అజయ్ ఆరిఫ్ వలి చందు అగ్రిప దాసు నిశాంత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**





**వనపర్తి ప్రతినిధి,మార్చి 23 (నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్య తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 29 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబైన మందరగిరి





**మహాదేవపూర్ మార్చి 23, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీరామనవమి ఉత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 26న చైత్ర శుద్ధ అష్టమి గురువారం అధ్యయనోత్సవం, ప్రబంధ పారాయణం గణపతి పూజతో ప్రారంభమై 27 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కళ్యాణ మహోత్సవం, 29వ తారీకు రథోత్సవంతో ఈ జాతర ముగియనుంది. ఈ జాతరకు మహారాష్ట్ర, చత్తీస్గడ్, భూపాలపల్లి, పెద్దపెల్లి జిల్లాల నుండి పలువురు భక్తులు హాజరవుతారు. కాగా శ్రీరామ నవమి రోజున దేశమంతట శ్రీరామ కళ్యాణం జరగగా ఇచ్చట శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగళ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగటం విశేషం.

# అక్రమ అరెస్టులను ఖండించండి

- **బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



**పాలేరు, మార్చి 23( నినాదం):** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళ్తున్న బిజెపి నాయకులను నేలకొండపల్లి ఎస్సై సంతోష్ అరెస్టు చేసి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసగిచ్చిన కాంగ్రెస్ మెడలు వంచుదాం సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్ కు చురకలు పెడదాం. తెలంగాణ రాష్ట్రాన్ని బ్రెస్ట్ పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలనను నిలదీస్తూ.

**బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం.**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ నాయకులు తరలి వెళ్లకుండా పోలీసులతో ముందస్తు అరెస్టు చేయడం,అప్రజాస్వామికమని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల బీజేపీ నాయకులను ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక కమీషన్ల పాలనను ప్రజలకు తెలియచేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారు. అయితే.ఈ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. కార్యక్రమం విజయవంతం అవుతుందనే భయంతో అధికార పార్టీ అర్ధరాత్రి బీజేపీ నాయకుల ఇంటి వద్ద పోలీసులు కూర్చుని అక్రమ అరెస్టులు పాల్పడితే భారతీయ జనతా పార్టీ భయపడదే లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కులేదని అన్నారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ఉంటే ఈ రోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టేది కాదు కదా.. రాబోవు రోజులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు. బీజేపీ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గోవిందరావు బాజా రామకృష్ణ మరియు బిజెపి సీనియర్ నాయకులు బావనాసి దుర్గారావు యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు తంగేళ్ల సతీష్, జల్లా సురేష్, గిరిజన మోర్చా అధ్యక్ష కార్యదర్శులు తేజ వద్ద నాగరాజ్, మూడు రమేష్, కిసాన్, మోర్చ మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు, పిట్టల సూరిబాబు, ఎస్సీ మోర్చా, మండల అధ్యక్షుడు కొదమగుండ్ల స్వామి దాస్, బిజెపి నాయకులు గెల్లా చక్రపాణి బానోత్ శీను తొంగంటి నాగచారి, మండల సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**



**పాలేరు, మార్చి 23( నినాదం):** సామ్రాజ్య వాదానికి, మతోన్మాదాన్ని కి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్నాటి కృష్ణయ్య భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు. నేటి పరిస్థిలో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, కార్పొరేట్ దోపిడీ ప్రజలపై ప్రారంభిస్తుందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణ కు విగాథం కలిగించే విధంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ టౌన్ నాయకులు కాశబోయిన అయోధ్య, ఎస్ కే. సలాం, బి. మాధవరావు ఏఐవైఫ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదాం

- **నిరుద్యోగం దారిద్రానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి**
- **సిఐటియు నాయకులు మాట్ల భాస్కర్, శనిగరపు పురుషోత్తం**



**కమలాపూర్ మార్చి 23 (నినాదం):** భారతదేశంలో ఉన్న దోపిడీ, కుల అసమానతలు, నిరుద్యోగం దారిద్రానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు మాట్ల భాస్కర్, శనిగరపు పురుషోత్తం కోరారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంద హస్తాలలో దోపిడికి గురవుతున్న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని అతి చిన్న వయసులోనే భగత్ సింగ్ పోరాటం చేసారని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వం నుండి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప పోరాట యోధులని కొనియాడారు. ఈ దేశంలో ఉన్న పేదరికం నిరుద్యోగం దారిద్రం కుల అసమానతలు లేని ఒక సమసమాజ స్థాపన జరగాలని ఆయన కోరుకున్నారనిఅన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ నాయకులు లక్ష్మణ్ ,నరేష్, రాజు, తిరుపతి, రమ, అరుణ, గీత , రమాదేవి ,సునిత, కోమల,పలువురు కార్మికులు సిబ్బంది ,పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాల కోసం నేటి యువత కృషి చేయాలి

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి కుతుబ్**



**అమరచింత, మార్చి 23, (నినాదం):** భగత్‌సింగ్ కలలుగన్న సమాజం కోసం నేటి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరచింత మండలం కొంకన్వాని పల్లి గ్రామంలో సోమవారం షాహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారతదేశంలో నేటి యువత డ్రగ్స్ కు నేరాలకు అలవాటు పడి చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు భగత్ సింగ్ చిన్న వయసులో బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు వేసి ఈ దేశనుడి ప్రాణదారి ఎందుకు కృషి చేస్తే నేటి యువత రాజకీయ నాయకుల ఉచ్చులో పడి మత్తుకు బానిస అవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు యువతను ఉపాధి కల్పించక యువత పెడదోవ పట్టేందుకు ప్రభుత్వాలు ఒక కారణమని ఆరోపించారు. యువతకు ఉపాధి కల్పించాలని తద్వారా యువత సమాజం గురించి ఆలోచన చేసేందుకు సమయం దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అభి అరవింద్ కవి రాజ్ మైబు అమీర్ వసీం రమేష్ పాల్గొన్నారు.

## గూడూరులో ఉచిత పశు వైద్య శిబిరం



**కమలాపూర్ మార్చి 23 (నినాదం) :** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ప్రారంభించారు. ఈ ఝాన్సీ రాణి మాట్లాడుతూ రైతులు పాడి తో ఆర్థిక పరిపుష్టి పొందవచ్చున్నారు. పశు సంపదకు ఏ జబ్బు చేసిన తక్షణమే పశు వైద్యుల దగ్గరకు తీసుకువచ్చి తగిన చికిత్స చేయించు కోవాలన్నారు .మూగజీవాలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని తెలిపారు. పశువులకు చికిత్స అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి వనజా కళాధర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కార్యదర్శి జన్ను యాకయ్య, పశు వైద్యాధికారులు, గ్రామస్తులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తాం



**కమలాపూర్ మార్చి 23 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో 75 లక్షల నిధులతో నిర్మించబోయే కూరగాయల మార్కెట్ స్థలాన్ని సోమవారం మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీఓ గుండె బాబు, సర్పంచ్ పబ్బు సతీష్ లు పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్ నిర్మించాలను కుంటున్న ప్రభుత్వ భూమిలో అనాధికారికంగా నివసిస్తున్న పేదలతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి గట్టు శ్రీధర్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, మిల్కూరు శ్రీనివాస్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

నినాదం
మంగళవారం 24 మార్చి 2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జిల్లాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్

## అమలుకు ఆరోగ్య సేవల్లో కీలక ముందడుగు

### - కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి బ్యూరో , మార్చి 23 ( నినాదం ):-**
సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. సోమవారం నుండి సంగారెడ్డి డివిజన్ పరిధిలోని 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (గ్రామీణ), రెండు ఏరియా ఆసుపత్రులు, మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పట్టణ), ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ల), ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగుల డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను సంబంధిత సాఫ్ట్‌వేర్‌లో ప్రయోగాత్మకంగా నమోదు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇందిరానగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రోగుల ఆరోగ్య చరిత్రను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించ వచ్చని ఆమె తెలిపారు. నెట్‌వర్క్, టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ప్రగతిని సమీక్షిస్తూ, సమర్థవంతంగా అమలు చేపట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు ద్వారా రోగుల ఆరోగ్య చరిత్ర, పరీక్షల వివరాలు, చికిత్స సమాచారం అన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఇది ఎంతో దోహద పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత్ రావు, డాక్టర్ శశాంక్, మెడికల్ ఆఫీసర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్



**గద్వాల బ్యూరో మార్చి 23 (నినాదం):**
పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని సిద్ధంగా ఉంచి అవసరమైన విద్యార్థులకు అందజేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. అనంతరం పలు తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### -కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాల బ్యూరో మార్చి 23 ( నినాదం):**
స్త్రీనిధి రుణాలను తీసుకున్న ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా ఎదిగి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. స్త్రీనిధి రుణాలు రూ.3 లక్షల చొప్పున పొంది ఎలక్ట్రికల్ ఆటోలను కొనుగోలు చేసిన లబ్ధిదారులు సోమవారం కలెక్టరేట్ ఆవరణలో వాటిని జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఆటోలను కొనుగోలు చేసిన ఉండవెల్లి మండలం, చిన్న ఆముదాలపాడు గ్రామానికి చెందిన సులోచన, చిలుకమ్మను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాస్, డిపిఎం సలోమి, ఏపిఎం శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండలో విషాదం: పాము కాటుతో మహిళ మృతి

**భీమదేవరపల్లి మార్చి 23 (నినాదం);**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పయ్యావుల రాజమ్మ (59) పాము కాటుకు గురై మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం (23-03-2016) ఉదయం సుమారు 10 గంటల సమయంలో రాజమ్మ తన పొలం వద్దకు వెళ్లి ఆవులకు మేత కోసం మొక్కజొన్న చొప్పను తీస్తుండగా మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో గుర్తుతెలియని పాము ఆమె కుడి చేతి మధ్య వ్రేలును కుట్టింది. ఈ విషయాన్ని అక్కడే ఉన్న పయ్యావుల వెంకటేష్‌కు తెలిపింది. వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీనితో వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి రాజమ్మను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు అక్కడి డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. మృతురాలి కుమారుడు పయ్యావుల అనిల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాను పర్యాటక కేంద్రంగా

# తీర్చిదిద్దేందుకు డిపిఆర్ సిద్ధం చేసి పంపండి

### కలెక్టర్
### ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 23 (నినాదం) :**
వనపర్తి జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు డి.పి.ఆర్. సిద్ధం చేసి పంపిస్తే తమ వంతు సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (కర్ణాటక) వారు సోమశిల - అలంపూర్ పర్యాటక సర్క్యూట్‌లో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సర్క్యూట్ పరిధిలో ఉన్న ఘనపూర్ ఫోర్ట్, శ్రీ రంగనాయక స్వామి దేవాలయం, తిర్మలాయ గుట్ట, చంద్రగడ్ కోట, సరళాసాగర్ తదితర ప్రాంతాల్లో పర్యాటకుల కొరకు మౌలిక సదుపాయాలు కల్పించి వనపర్తి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం చేస్తామని, ముందుగా డి.పి.ఆర్ సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ టూరిజం ప్రాజెక్ట్ మేనేజర్ వాత్సల్య ను కోరారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వాత్సల్య మాట్లాడుతూ సోమశిల, అలంపూర్ పర్యాటక సర్క్యూట్ కేంద్రానికి వనపర్తి జిల్లా ఒక కేంద్ర బిందువుగా ఉందని, పర్యాటకులు ఇక్కడ బస చేసి చుట్టుప్రక్కల ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించి రావచ్చని అన్నారు. వనపర్తి జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమని, భూములు కేటాయిస్తే మౌలిక వసతులు అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ డి.పి.ఆర్ సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపిస్తే జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా టూరిజం అధికారి సుధీర్‌కుమార్ రెడ్డి, ఆర్కిటెక్చర్ సాత్విక, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు

## తడిబట్టలతో ప్రమాణానికి

# మా నాయకుడు సిద్ధం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 23 (నినాదం)**
తడి బట్టలతో ప్రమాణానికి మా నాయకుడు సిద్ధమని, మాట తప్పినందుకు ముక్కు నేలకు రాసి వెంటనే రాజీనామా చేస్తావా అంటూ ఎమ్మెల్యే మేఘారెడ్డికి బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ సవాల్ విసిరారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై ఆదివారం మీడియా సమావేశంలో అసభ్య పదజాలంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడిన సందర్భంగా సోమవారం ఆయన స్పందించారు. అబద్దాల పునాదుల మీద రాజకీయ జీవితం ప్రారంభించిన ఎమ్మెల్యే గారు మీరు రంగులు మార్చి పూటకో వేషం కట్టడం చూసి ఊసరివెల్లిలు సిగ్గుపడుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడూ ఎండగడుతూ ప్రజల ముందు దోషులుగా నిలబెడుతున్న మా నాయకుడిని చూసి లాగులు తడుస్తున్నాయా అని నందిమల్ల అశోక్ ప్రశ్నించారు. కుంభ కర్ణునిలాగా నిద్రపోయి విమర్శకు ప్రతి విమర్శ వెంటనే చేయకుండా ప్రభుత్వ పెద్దలు ముళ్ళు కట్టెతో గుచితే నిద్రను వీడి కల్లు తాగిన కోతిలాగా గెంతులేస్తున్నావని, పెబ్బేరు సంత విషయంలో సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేయడంతోనే మీ డొల్లతనం తెలుస్తుం దని మండిపడ్డారు. రెండున్నర ఏండ్లు గడిచింది ఏ ఒక్క ఆరోపణ రుజువు చేయలేక పోవడం నీ అసమర్థత అని, అవినీతి, కబ్జా అన్ని పక్కన పెట్టి మా నాయకుడి సూటి ప్రశ్నకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెలలోపే 30 ఎకరాల19 గుంటలు ప్రభుత్వమే స్వాధీనం చేసుకుంటుందని అన్న ప్రగల్భాలు ఏమైనాయని, పూజారులకు సంబంధం లేదు వారికి ఒక్క రూపాయి కూడా పరిహారం చెల్లించేది లేదు అన్న ప్రగల్భాలు నీటి మూటలేనా? సంత స్థలంలో మా నాయకుడిపై ఆరోపణలు చేసిన మీరు నేటికి రుజువు చేయకపోవడంతో క్షేమాపణకు సిద్ధమా అని చెప్పారు. పూజారులను అడ్డంపెట్టుకొని సిఎం అన్నతో కుమ్మక్కై వేలకోట్ల అవినీతికి తెరలేపింది నిజం కాదా, పరిహారం లేదు, ప్రత్యామ్నాయం లేదు అన్న మీరు ఎవరి లబ్దికోసం ఓ.ఆర్.ఆర్ దగ్గర భూమి కేటాయించడానికి సిద్ధపడ్డారని అన్నారు. మెసేజ్ పెట్టలేదు అని మా నాయకుడు తడిబట్టలతో ప్రమాణం చేస్తాడు.. పరిహారం లేదు ప్రత్యామ్నాయం లేదు అని చెప్పి నెలరోజులలో సంత స్థలానికికుర్చీ వేసుకొని ప్రహరీ గోడ కట్టిస్తామని మాట తప్పినందుకు ముక్కు నేలకురాసి వెంటనే రాజీనామా చేస్తారా అని ఆయన సవాల్ విసిరారు. అటవీశాఖ రిజర్వ్ కోసం ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించింది చిన్నారెడ్డి హయాంలో అని, నిజాలుతెలియకుండా మాట్లాడితే ప్రజలలో పలుచన కావడం ఖాయమని అన్నారు. ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలో బలీదుపల్లికి చెందిన వ్యక్తుల భూమి అటవీశాఖ రిజర్వ్ కోసం తీసుకోవడం జరిగిందని, అటవీ శాఖ వారు ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించకపోవడంతో బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయిం చడం జరిగిందని, భూమి కేటాయించడంలో జాప్యం జరగడంతో న్యాయస్థానం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరిహారం లేదా ప్రత్యామ్నాయ భూమి కేటాయింకపోతే అధికారులు జైలుకు పోవడం ఖాయమని హెచ్చరించిందని, కానీ నాటికి కలెక్టరేట్ ప్రతిపాదనలులేవన్నారు. భూమి నిర్వాసితులు ప్రత్యామ్నాయ భూమి కోసం న్యాయస్థానాన్నిఆశ్రయించి ఇదే నియోజకవర్గంలో భూమి ఇప్పించాలని కోరారని, అనాడుఎమ్మెల్యేగా చిన్నారెడ్డి ఉన్నారని, మా నాయకుడు నిరంజన్ రెడ్డికి సంబంధంలేదని ఆయన స్పష్టం చేశారు. న్యాయస్థానం తీవ్రంగా స్పందించి స్పష్టమైన పరిహారం లేదా ప్రత్యామ్నాయభూమి కేటాయించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని, అప్పుడు ఆఘమేఘాల మీదకలెక్టర్ శ్వేతా మొహంతి వారికి అనాడు అందుబాటులో ఉన్న నాగవరం శివారులోభూమిని కేటాయించారని, జరిగిన వాస్తవం ఇదని, మా నాయకుడు నిరంజన్ రెడ్డికిఎటువంటి సంబంధం లేదని స్పష్టం చెస్తున్నాని చెప్పారు.

## పెగడపల్లిలో పోలీస్ మెగా వైద్య శిబిరం

### -5000 మందికి వైద్య సేవలు

### -సీఐ వెంకటేశ్వర్లు



**మహాదేవపూర్ మార్చి 23,(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవి ముత్తారంమండలం పెగడపల్లిలో ఈనెల 25న పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మహాదేవపూర్ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్ ఆధ్వర్యంలో పెగడపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 5000 మంది ప్రజలకు వైద్య సేవలు అందించే లక్ష్యంగా పోలీస్ మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్లు భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు భూపాలపల్లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున 30 మంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు గుండె జబ్బుల నిపుణులు మూత్రపిండాలు వైద్యుల నిపుణులు జనరల్ ఫిజీషియన్ గైనకాలజిస్టులు. కంటి చెవి ముక్కు గొంతు నిపుణులు చర్మవ్యాధుల నిపుణులు ఎముకలు కీళ్ల నొప్పుల మరియు రేడియాలజిస్ట్ పాల్గొంటారని వెంటనే రక్త పరీక్షలు ఈసీజీ 2డి ఈ సి హెచ్ ఓ. మొదలైన పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని ఇందులో టెక్నికల్ సిబ్బంది కూడా పాల్గొంటారని సిఐ తెలిపారు వైద్య శిబిరంలో ఐదు లక్షల మందులను ఉచితంగా సమస్యలతో బాధపడుతున్న రోగులకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరానికి మహాదేవపూర్ పలివేల మండలాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు ఆర్ఎంపీ డాక్టర్లు ఆయా గ్రామాల నుండి ప్రజలను ఈ వైద్య శిబిరానికి తరలించి వారికి వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఆయన వెంట మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ తదితరులున్నారు. పోలీస్ మెగా మెడికల్ క్యాంపు గురించి అధికారిక ప్రకటన ఇవ్వటం జరిగిందని వేరే ఎటువంటి అనధికారిక ప్రకటనలు సర్క్యులేట్ చేస్తే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ బందిపోటుగా మారిన

# అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దాం

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు




**సంగారెడ్డి బ్యూరో, మార్చ్ 23 ( నినాదం ):-**
ప్రపంచ బందిపోటుగా మారిన అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దామని, లౌకిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు.. మతోన్మాద శక్తులను పెకిలిద్దామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలో సీఐటీయూ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర సంగారెడ్డి పాత బస్టాండ్ నుండి కలెక్టరేట్ దొడ్డి కొమురయ్య విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది. భగత్ సింగ్ చిత్రపటాలతో టీ షర్టులను తొడిగి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చుక్క రాములు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం కార్మికులు, యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగించేందుకు మనమంతా ముందు నిలవాలన్నారు. భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడని తెలిపాడు. స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భావించాడు భగత్ సింగ్ అని గుర్తుచేశారు. మతోన్మాదం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని ఆయన పదేపదే ప్రస్తావించాడన్నారు. దోపిడీ పీడన లేని, అసమానతలు లేని సమాజాన్ని సోషలిజం మాత్రమే అందిస్తుందన్నారు. సంపద సృష్టి కర్తలైన కార్మిక, కర్షక వర్గాల ఐక్యత సాధించి దోపిడీ లేని సమసమాజ సమాజాన్ని నిర్మించుకవడం కోసం భగత్ సింగ్ మార్గంలో ప్రయాణిద్దామని కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధానాలు రూపొందిస్తున్న పాలకులపై పోరాడుదామని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరమన్నారు. అమెరికా సామ్రాజ్య వాదం, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుందన్నారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుం దన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడనీ గుర్తు చేశారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, సాయిలు, రైతు సంఘం నేత జయరాజు, సీఐటీయూ నాయకులు మాణిక్, యాదగిరి, ప్రసన్న, వ్యకాస నాయకులు నర్సింలు, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు

# మంగళపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం





**భీమదేవరపల్లిమార్చి23 (నినాదం):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి (రాంనగర్) వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంతో గ్రామంలో విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వంగర గ్రామానికి చెందిన అంబాల రాజు (49) హుస్నాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మంగళపల్లి స్టేజ్ వద్ద హైదరాబాద్ వెళ్లేందుకు బస్సు కోసం వేచి చూస్తున్న గ్రామానికి చెందిన కదిరె కిరణ్ (35) లిఫ్ట్ అడిగాడు. ఈ క్రమంలో కిరణ్ బైక్‌పై ఎక్కుతున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కదిరె కిరణ్ అక్కడికక్కడే మృతి చెందగా, అంబాల రాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ముల్కనూర్ 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అంబాల రాజుకు ప్రాథమిక చికిత్స అందించి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఆగ్రహించిన మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు రోడ్డుపై ధర్నాకు దిగుతూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న వంగర ఎస్సై జి. దివ్య సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ ప్రశాంత్ రెడ్డి అక్కడికి చేరుకుని ధర్నా విరమింపజేశారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను సోహల్ ఆలమ్‌గా గుర్తించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మంగళపల్లి గ్రామంలో గత కొద్ది కాలంలోనే వరుసగా ఆరు రోడ్డు ప్రమాదాలు జరగడు ఇందులో నలుగురు అక్కడికక్కడే మరణించారు. రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మొదటి ప్రతిపాదనలో మంగళపల్లి గ్రామం వద్ద సైడ్ కాలువలు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ప్రతిపాదనలు చేయగా పనులు మొదలుపెట్టేసరికి ప్రతిపాదనలు మార్చి సాధారణంగా రోడ్డు వేశారు. డివైడర్స్ ముందు ఉంటే ప్రమాదాలు జరిగేవి కాదని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు

## వినియోగిస్తే కఠిన చర్యలు

### -జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్




**వనపర్తి ప్రతినిధి, మార్చి 23 (నినాదం)**
గృహ( డొమెస్టిక్) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని పలు హోటళ్లలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్ తమ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీలలో భాగంగా మొత్తం 19 గృహ వినియోగ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారి హెచ్చరించారు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య సిలిండర్లను మాత్రమేఉపయోగించాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

## నూతన జాతీయ విద్యా విధానానికి

# వ్యతిరేకంగా పోరాడాలి

### -సహాయ కార్యదర్శి భానోత్ రఘురాం నాయక్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో, ప్రజా సంఘాల అధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ 95 వ వర్ధంతిని సందర్భంగా సోమవారం ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యాలయం దగ్గర నుండి భగత్ సింగ్ చౌరస్తా వరకు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా కాగడాల ర్యాలీ నిర్వహించి అనంతరం భగత్ సింగ్ చౌరస్తా వద్దా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రఘురాం నాయక్ మాట్లాడుతూ దేశ యువత భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ లను ఆదర్శంగా తీసుకొని దేశ యువత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దం కావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకో వస్తున్న విద్యా కాషాయకరణ నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 24
మార్చి 2026

## మండల కేంద్రంలో
## తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి

**-టి.ఆర్.టీ.ఎఫ్. డిమాండ్**



**నిర్మల్ ప్రతినిధి, నర్సాపూర్ మార్చి 23(నినాదం):** వచ్చే నూతన విద్యా సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్ మండల కేంద్రంలో కూడా ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని అత్యధిక సంఖ్య ఉన్నటువంటి నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సరిపోయే ప్రభుత్వ భూమి కూడా అందుబాటులో ఉందని వారు పేర్కొన్నారు. నర్సాపూర్ మండల కేంద్రానికి సుమారు పదిహేను గ్రామాల నుండి విద్యార్థులు నర్సాపూర్ పాఠశాలకు హాజరవుతున్నారని, కావున తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే మీరందరికి ఉన్నతమైనటువంటి నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉంటుందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పేకాట స్థావరంపై కోటపల్లి పోలీసుల మెరుపు దాడి

**-ముగ్గురు అరెస్ట్... నలుగురు పరారీ**

**- నగదు,మొబైల్ ఫోన్లు, బైకులు స్వాధీనం**



**చెన్నూర్ మార్చి 23 (నినాదం) :** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడి కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం కోటపల్లి ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి రాంపూర్ శివారులో పేకాట వస్తారంపై దాడి నిర్వహించారు అక్కడ పేకాట ఆడుతున్న ఏడుగురు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అందులో ముగ్గురుని పోలీసులు పట్టుకున్నారు మిగతా నలుగురు పరారయ్యారు వారినీ త్వరలో పట్టుకొని అరెస్ట్ చేస్తామని ఎస్సై తెలిపారు, ఈ దాడిలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోయారు పట్టుకున్న నిందితుల వద్ద నుంచి నగదు రూ.4,050/-,మొబైల్ ఫోన్లు 04,ద్విచక్ర వాహనాలు 03 స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ దాడిలో ఎస్ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు,టీజీఎస్పి కానిస్టేబుళ్లు రాంప్రసాద్,సతీష్, సందీప్, రాజ్‌కుమార్ నరేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

**-99.95 శాతం హాజరు నమోదు!**
**-పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న**
**-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** నిర్మల్ జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు మూడవ రోజున అత్యంత ప్రశాంతంగా జరిగాయి. సోమవారం జరిగిన మూడవ భాష (ఇంగ్లీష్) పరీక్షకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,719 మంది విద్యార్థులకు గాను 9,714 మంది పరీక్షకు హాజరు కాగా, కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారు. దీంతో జిల్లాలో అత్యధికంగా 99.95 శాతం హాజరు నమోదైందని విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

**పరీక్షా కేంద్రాల్లో జిల్లా విద్యాశాఖాధికారి తనిఖీలు....**
పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి (ఇజూా) దర్శనం భోజన్న స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. సోమవారం ఆయన మామడలోని జెడ్పీహెచ్ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఖానాపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏహెచ్ఎస్ ఖానాపూర్ మరియు పెంబి జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా గదుల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను, ఇన్విజిలేటర్ల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...**
మరోవైపు ఏసీజీఈ బృందం నిర్మల్ పట్టణంలోని జుమ్మేరాత్‌పేట్ ప్రభుత్వ పాఠశాల, సోమవార్‌పేట్ బాలికల పాఠశాల, చాణక్య మరియు రవి హైస్కూళ్లను సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించే సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సస్పెన్షన్ కాగితాలకే పరిమితమా..!?

**-సస్పెన్షన్ కాగితాలకే పరిమితమా..!?**

**-కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా.. చార్జ్ ఇవ్వకుండానే విధులు!?**

**-కొత్తగూడెం ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో గందరగోళం**

**-విద్యార్థుల సంక్షేమంపై నీలినీడలు..**

**-పట్టించుకోని సంబంధిత అధికారులు.. కలెక్టర్ సార్ దృష్టి పెట్టేనా..!!**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** కొత్తగూడెం ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో హెడబ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ రామనర్సయ్య సస్పెన్షన్ అయినా ఇన్‌చార్జి అధికారికి చార్జ్ ఇవ్వక పోవడంపై తీవ్ర గందరగోళం కొనసాగు తోంది. ఇల్లెందు ఎస్సీ బాలుర వసతి గృహానికి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీహెచ్ రామనర్సయ్యపై అక్కడ పనిచే స్తున్న మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న విషయంలో ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈ ఘట నపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయ్యి 15 రోజులు అవుతున్నా.. ఈ అధికారే ఇంకా హెచ్‌డ బ్ల్యూవోగా విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెం ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని కొత్తగూడెంలోని ఎస్సీ బాలుర వసతి గృహ సంక్షేమ అధికారికి అదనపు బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ విధులనుంచి సస్పెండ్ అయిన అధికారి నేటికీ చార్జ్ ఇవ్వలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఘటన నేపథ్యంలో సస్పెన్షన్ కాగితాలకే పరిమితమా.. అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లైంగిక వేధింపుల ఘటనలో కలెక్టర్ సస్పెన్షన్ ఆదేశాలు ఇచ్చినా చార్జ్ ఇవ్వక పోవడం వెనుక ఎవరో పెద్ద సార్లు అండ గా ఉండి నడిపిస్తున్నారన్న ఆరోపణలు సైతం బలంగా వినిపిస్తున్నాయి. ఈ నెల 17న ఇన్‌చార్జిగా కొత్తగూడెంలోని ఎస్సీ బాలుర వసతి గృహ హెచ్‌డబ్ల్యూవోకి ఆదేశాలు ఇచ్చినప్పటికీ సదరు సస్పెండ్ అయిన అధికారి మాత్రం చార్జి ఇవ్వకపో వడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంక్షేమం చూడాలన్నా సదరు ఇన్‌చార్జి అధికారిదే పూర్తి బాధ్యత. వసతి గృహానికి సంబంధించి బిల్లులు చేయాలన్నా అధికారిక బాధ్యతలు తప్పనిసరి. కానీ చార్జ్ ఇవ్వకపోవడంతో సదరు ఇన్‌చార్జి అధికారి సైతం విధులు నిర్వర్తించేందుకు ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తోంది. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంక్షేమం అగమ్యగోచరంగా మారిందన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయి. వసతి గృహ సమస్యలు పరిష్కరించేది ఎవరన్న అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సదరు ఇన్‌చార్జి అధికారికి చార్జ్ ఇవ్వకపోవడంపై పట్టించుకోకపోవడం శోచనీయం. వసతి గృహ సంక్షేమాన్ని గాలికి వదిలేసిన శాఖ జిల్లా బాధ్యులపై జిల్లా కలెక్టర్ ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..!!

# అర్జీలు సకాలంలో పరిష్కరించండి




**మంచిర్యాల, మార్చి 23, (నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రాపల్లి పరమేష్ తాను పంబాల (ఎస్. సి.) కులానికి చెందిన వాడను అని, తనకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కులగణన ప్రకారం గ్రూప్ 1 ఎస్. సి. పంబాలగా కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మునిగంటి భాస్కరాచారి తాను ఆర్ అండ్ ఆర్ పాలసీ క్రింద ప్రభుత్వం కేటాయించిన భూమిని సదరు యజమాని వద్ద నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజు ద్వారా కొనుగోలు చేశానని, తన అవసరాల నిమిత్తం విక్రయిస్తుండగా సదరు భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలుపుతూ పెండింగ్ నెంబర్ జారీ చేశారని, తాను ఇట్టి ప్లాటును విక్రయించేందుకు ఎన్ ఓ సి జారీ చేయగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన తేజ్ ప్రకాష్ అగర్వాల్ తన పట్టా పాస్ పుస్తకంలో సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్కి వనజ తన తండ్రి పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా మార్పిడి చేయకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం: ఆప్ నాయకుల సామూహిక అరెస్ట్!

**-అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**

**-రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ హైదర్ ఆగ్రహం**



**నిర్మల్ ప్రతినిధి మార్చి 23 (నినాదం):** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా విద్యా, వైద్య రంగాల కేటాయింపులు మరియు నిత్యావసర ధరల పెరుగుదలపై ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆప్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్, డాక్టర్ అన్సారీ మరియు పలువురు మహిళా నేతలను పోలీసులు బలవంతంగా ఈడ్చుకెళ్లి అక్రమంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారందరినీ అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సామాన్యుడి బడ్జెట్‌ను విస్మరించిందని, ఢిల్లీ తరహాలో ఉచిత మరియు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. సర్కారు బడులలో కనీస వసతులు లేక, ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందక పేదలు అల్లాడుతున్నారని, మరోపక్క ధరల భారంతో సామాన్య గృహిణి ఇంటి బడ్జెట్ అస్తవ్యస్తమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు సింహభాగం కేటాయించి నిత్యావసర ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం వీధుల్లో కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

### భగత్ సింగ్ స్ఫూర్తితో
## అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం!



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల నునుగు మీసాల ప్రాయం లోనే తమ అమూల్యమైన ప్రాణాలను తృనాప్రాయంగా అర్పించిన కా. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతిని నిర్మల్ జిల్లా కేంద్రంలోన్ని ఎస్సీ హాస్టల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఇరాన్ దేశం పై ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణాలకి, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడలని సింగారి వెంకటేష్ , పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు పిలుపు నిచ్చారు. యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని బ్రిటిష్ వలస పాలన వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడని స్వసంత్రం స్వేచ్ఛ, ఎలాంటి దోపిడి పీడనలేని స్వతంత్రం కోసం పోరాడినా భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్, వారి విలువైన ప్రాణాలను తృణప్రాయముగా ఈ దేశం కోసం వదులుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాజ్, నరేష్, వెంకటేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా, రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**-బీడీ పరిశ్రమలో అన్ని కేటగిరీల కార్మికులకు చేయూత పథకం ద్వారా జీవన భృతి అమలు చేయాలి**

**-తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె రాజన్న**



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 23 (నినాదం):** బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు సోమవారం రోజున తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో జిల్లా పాలన అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధిని కల్పిస్తున్న బీడీ పరిశ్రమ రోజు రోజు క్షీణించి నిర్వీర్య స్థాయికి దిగజారుతుంది. బీడీ పరిశ్రమలో నెలకు 8, 10 రోజుల పని కల్పిస్తున్నారు. రోజు పని దొరకడం లేదు, కార్మికులను ఆదుకొనుటకై రాష్ట్ర ప్రభుత్వాలు జీవన మృతి కొంతవరకు అమలు చేస్తున్నప్పటికీ జిల్లాలో దాదాపు 20,000 మందికి రావడం లేదని ముఖ్యంగా బీడీ ప్యాకర్స్ నెలసరి ఉద్యోగులకు ఏమాత్రం రావడం లేదని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 రూపాయలు జీవనభృతి అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఆ హామీ హామీగానే మిగిలిపోయిందని నేటికీ అమలుకు పూనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొస్తే జీవన భృతి అమలు చేస్తామని అన్నారు. కానీ నేటికీ అమలు కావడం లేదని ఇప్పటికైనా జీవన మృతిని అమలు చేయాలని కార్మికులందరినీ ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం బక్కన్న.ఆర్ రామ లక్ష్మణ్.ఎస్ గంగన్న, కె లక్ష్మి, ఎస్ లక్ష్మి. ఫెరోజ్. గంగాధర్. గంగామణి. నారాయణ. సుశీల. గోదావరి.తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితులపై మంత్రి జూపల్లి సమీక్ష



**నిర్మల్ ప్రతినిధి,హైదరాబాద్: మార్చి 23 (నినాదం):** బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థుల నిరసనలు, తదనంతరం సెలవులు ప్రకటించడం, తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను, విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు.క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ మంత్రికి తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లు, సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు.

మంగళవారం ; తెలంగాణ
24 మార్చి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కోహెడలో భగత్ సింగ్‌కు నివాళులు



**కోహెడ, మార్చి 23 (నినాదం) :**విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగాలు యువతకు ఆదర్శమనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్, బోనగిరి శంకర్, బండార్ లక్ష్మణ్, సళ్ళ సత్తిరెడ్డి, బాల్ రెడ్డి, వెల్ది కనకయ్య, వేముల శీను, చిట్యాల శేఖర్, జేరిపోతుల రాఖీ, వేల్పుల సురేష్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శిస్తే ఖబర్దార్

### జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గంగారపు మహేష్



**జమ్మికుంట మార్చి 23 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసే రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ మాజీ మార్కెట్ చైర్మన్ పోలనేని సత్యనారాయణ రావు మాట్లాడిన తీరు హేయనీయమని మరొకసారి ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు ఖబర్దార్ అంటూ జిల్లా యువజన కాంగ్రెస్ జన రల్ సెక్రెటరీ గంగారపు మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోలేని సత్యనారాయణ రావు మాట్లాడిన మాటలకు బే షరతుగా క్షమాపణలు చెప్పాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సత్యనారాయణ రావు పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామన్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడం
## బీజేపీ నేతల ఆగ్రహం

### శహీద్ దివస్ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులు



**కరీంనగర్, మార్చి 23(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అదుపులోకి తీసుకున్నా వెనక్కి తగ్గేది లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. అమలుకాని హామీలు, ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే . లక్ష్మమన్ (రాంచందర్ రావు) ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు నేపథ్యంలో సోమవారం ఉదయం తిమ్మాపూర్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఎల్ఎండి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం పోరాటం చేసే వారిని అరెస్టులతో అణగదొక్కలేరని, ఎంతటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం పోలీసు అధికారులు వివరాలు నమోదు చేసి వారిని విడిచిపెట్టారు. ఇదే రోజు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శహీద్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య అమరవీరులు భగత్ సింగ్ , శివరాం రాజగురు , సుఖ్‌దేవ్ తపర్ల కు ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఈ మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం శహీద్ దివస్ కార్యక్రమాల ద్వారా వారి త్యాగాలను ప్రజలకు పరిచయం చేస్తోందని తెలిపారు. యువత ఈ అమరవీరుల దేశభక్తి, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో జేపీఎల్ జోష్

### వేలంలో ఆటగాళ్లకు హై డిమాండ్
### ఈనెల 25నుంచి టోర్నీ ప్రారంభం



**జమ్మికుంట, మార్చి23 ( నినాదం) :** జమ్మికుంట లో గ్రామీణ స్థాయిలో క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు జమ్మికుంట ప్రీమియర్ లీగ్ (జేపిఎల్) ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుందని నిర్వాహకులు కెన్నీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టోర్నీకి 159 మంది ఆటగాళ్లు వేలంలో పాల్గొనగా, 8 జట్లగాను 120 మందిని పోటాపోటీగా బిడ్లు వేసి కొనుగోలు చేశారని తెలిపారు..ఆటగాళ్లు అధిక ధరలకు అమ్ముడవడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. ఐ పి ఎల్ తరహాలో నిర్వహిస్తున్న ఈ లీగ్ ఫైనల్ విజేతకు రూ. 50వేలు, రన్నర్ కి 25వేలు నగదు బహుమతి నిర్వాహకులు కెన్నీ అందించనున్నారు..జమ్మికుంట మండల పరిసర ప్రాంత యువకులు క్రీడాభిమానులు క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డంపింగ్ యార్డ్
## హుజూరాబాద్ భవిష్యత్‌కు ప్రమాదం

**హుజూరాబాద్,మార్చి23(నినాదం):** హుజూరాబాద్ చివరన సిర్సపల్లి వద్ద వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు వ్యతిరేకంగా సిర్సపల్లి గ్రామస్తులు స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో హుజూరాబాద్ ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం పణంగా పెడుతోందని పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్ వంటి కార్పొరే షన్లతోపాటుమొత్తం తొమ్మిది మున్సిపాలిటీల చెత్తను హుజూరాబాద్ సమీపంలోని సిరిసపల్లి వద్ద ప్రోగు చేసి, అక్కడ 'వేస్ట్ టు ఎనర్జీ' (డబ్ల్యూటీఈ) ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వనిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్త మవుతోంది.

**ఏమిటీ ప్రాజెక్టు?**

తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం మే 2025లో జారీ చేసిన టెండర్ ప్రకారం.. వరంగల్, కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, చొప్పదండి, నర్సంపేట, పరకాల, వర్ధన్నపేట మున్సిపాలిటీల నుండి వచ్చే సుమారు 800 టన్నుల చెత్తను సిరిసపల్లి వద్ద 25 ఎకరాల స్థలంలో ప్రాసెస్ చేయనున్నారు. డిబిఎఫ్ఓటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్ఫర్) పద్ధతిలో ఈ ప్లాంట్ నిర్మాణం జరగనుంది. చెత్తను కాల్చి విద్యుత్ ఉత్పత్తి చేసే క్రమంలో డయాక్సిన్లు, ఫ్యూరాన్ల వంటి అత్యంత ప్రమాదకరమైన విషవాయువులు గాలిలో కలుస్తాయి. దీనివల్ల ఊపిరితిత్తులవ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యలు వచ్చే అవకాశం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ విధ్వంసంలి జాతీయ రహదారి పక్కన, గుట్టల ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక బయోడైవర్సిటీ దెబ్బ తింటుంది. పక్షులు, వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ ప్లాంట్ నుండి వెలువడే బూడిద, రసాయన వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమై, చుట్టుపక్కల వేలాదిఎకరాల పంట పొలాలు విషపూరితమయ్యే ప్రమాదం ఉంది. **దుర్వాసన-కాలుష్యం:**వందల టన్నుల చెత్తను తరలించే క్రమంలో పట్టణమంతాదుర్వాసనతో నిండిపోయి,ప్రజలు నివసించలేని పరిస్థితి ఏర్పడు తుంది.

గత అనుభవాలు నేర్పిన పాఠం

హైదరాబాద్ సమీపంలోని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ వల్ల అక్కడి ప్రజలు పడుతున్న నరకం కళ్లముందే కనిపిస్తోందని స్థానికులు గుర్తు చేస్తున్నారు. గతంలో కాజీపేట సమీపంలోని మడికొండ వద్ద ఇటువంటి ప్రాజెక్టును ప్రతిపాదిస్తే, అక్కడి ప్రజలు ఐక్యంగా పోరాడి అడ్డుకున్నారని, అదే స్ఫూర్తితో హుజూరాబాద్ ప్రాంతాన్ని కాపాడుకోవాలని ప్రజలు పిలుపునిస్తున్నారు. ఇతర ప్రాంతాల చెత్తను హుజూరాబాద్ నెత్తిన రుద్దడం అన్యాయమని, తక్షణమే ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ





**మల్హర్ మార్చి 23 (నినాదం):**మల్హర్ రావు మండలంలోని దబ్బగట్టు గ్రామ శివారులో ఉన్న ఆయిల్‌పామ్ తోటలో సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంట మార్పిడి పద్ధతిని అనుసరించడం ద్వారారైతులు మెరుగైన దిగుబడితో పాటు అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారివై. మణి తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకునిఉద్యాన పంటల సాగులో పాటించాల్సిన పద్ధతులు, నిర్వహణ విధానాలపై రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, తక్కువ భూమిలోనే ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉద్యాన పంటల ద్వారా సాధ్యమని పేర్కొ న్నారు. కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ సాగు ద్వారా మార్కెట్లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. డ్రిప్ సాగు విధానంద్వారా నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంటల ఉత్పత్తిని పెంచుకో వచ్చునిసూచించారు. డ్రిప్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై కూడారైతులకు మార్గదర్శనం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యాన మిషన్ పథకం కిందరైతులకు కూరగాయల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఉద్యానవిస్తరణ అధికారి రామ్‌దాస్, ఆయిల్ పామ్, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తిని వెలుగెత్తి చాటుదాం

### పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి23(నినాదం):** స్థానిక గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో అమరుల యాదిలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలు మూడు రోజుల పాటు మార్చి 23, 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి యాత్ర ప్రారంభమైంది. ప్రారంభ సభలో పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి శాంతారావు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు పి. మంగన్న, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బి. వీరభద్రం, జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, పివైఎల్ మండల కార్యదర్శి శ్రావణ్, పిడిఎస్ యూ జిల్లా నాయకులు శ్రావణి, వాసు, అఖిల్, పివైఎల్ నాయకులు కుంజ ధర్మరాజు, వాగబోయిన మోహన్ రావు, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డుకు శ్రీకారం

### కాంగ్రెస్ పథకాలు ప్రజలకు అందేలా చూస్తాను...
### గ్రామ సర్పంచ్ బోడ భద్రు నాయక్

**డోర్నకల్ /మరిపెడ మార్చి 23(నినాదం):** తండా లలోనే అంతర్గత రోడ్లను అభివృద్ధి చేసుకునేందుకు ఎన్ఆర్ఈజీఎస్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి నాలుగు లక్షల రూపాయల నిధులతో మరిపెడ మండలం రూప్ సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల రేఖ్యా తండాలో సీసీ రోడ్డు ను గ్రామ సర్పంచ్ బోడ భద్రు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తండాలలోని ప్రతి వార్డులలో రోడ్లు బురద మాయం కాకుండా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా చూస్తామని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకి చేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దశ్రు నాయక్,ఉప సర్పంచ్ గుగులోతు లింగ నాయక్,వార్డ్ మెంబర్ భారతి,గ్రామ పెద్దలు మంగు,రవి,నరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.





## అలా పిలిచినా... వ్యతిరేకించను: శ్రుతిహాసన్

చిత్ర పరిశ్రమలో ఎవరైనా తన గురించి 'నెపో' అనే పదం వాడినప్పుడు దాన్ని వ్యతిరేకించనంటోంది కథానాయిక శ్రుతి హాసన్. ఎందుకంటే.. ఇండస్ట్రీలో తొలి పాట పాడే అవకాశాన్ని తన తండ్రి సినిమాలో ఇళయరాజా ఇచ్చినదే అని తెలిపింది. శ్రుతి హాసన్ 'ఆకాశంలో ఒక తార'తోపాటు అనన్య పాండేతో కలిసి ఓటీటీ వేదికగా 'కాల్ మీ బే సీజన్ 2' సందడి చేయనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి.. తన గురించి పలు ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. "నా గొంతు చాలా గంభీరంగా ఉంటుందని ఇళయరాజా ఎప్పుడూ అంటూ ఉండేవారు. ఓసారి ఇళయరాజా మా ఇంటికి వచ్చారు. వెంటనే మా అమ్మానాన్నల కోసం గట్టిగా అరిచాను. దాంతో ఆయన నా వాయిస్ విని గట్టి స్వరమే అన్నారు నవ్వుతూ. ఇళయరాజా మా నాన్న నటించిన ఓ చిత్రానికి స్వరాలు సమకూర్చారు. అందులోనే నాకు తొలి పాట పాడే అవకాశాన్ని ఇచ్చారు. ఇలా ఈ వచ్చిన అవకాశం గురించి నేను చెప్పడం చాలా సులభమే. కానీ,అది మామూలు విషయం కాదు. అందుకే ఎవరైనా 'నెపో' లాంటివి అన్నప్పుడు నేను దాన్ని తిరస్కరించను. సంగీతానికి సంబంధించి నా కెరీర్‌లో అందరూ మంచి గురువులే. నా మూలాలన్నీ హిందుస్తానీ శాస్త్రీయ సంగీతంలోనే ఉన్నాయి".

**"కెరీర్‌లో ఏం చేస్తే బాగుంటుంది..** ఎటువైపు వెళ్లాలి అనేదాని గురించి నాన్న, రజనీకాంత్‌లను ఎప్పుడూ సలహా అడగలేదు. కానీ, వాళ్ల నుంచి తెలుసుకున్న ఒకే ట్రిక్.. పనిని ఏ మాత్రం ఇబ్బందిగా భావించకుండా నిశ్శబ్దంగా చాలా కష్టపడతారు. చేస్తున్న పనిని ప్రాణంగా ప్రేమిస్తూనే కుటుంబాలను చక్కగా చూసుకుంటారు. ఇద్దరూ పని రాక్షసులే. నాన్న, నేను సాధారణ తండ్రీకూతుళ్లలానే ఉంటాం. ఆయన ఇన్‌స్టాలో చాలా రీల్స్ పంపుతుంటారు. వాటికి కామెంట్స్ చేస్తాను. అంతేకాదు కళలకు సంబంధించిన వీడియోలు, పల్లెటూరి వంటల రీల్స్ అంటే ఆయనకు చాలా ఇష్టం. చిన్నపిల్లల పాటల వీడియోలు పంపినప్పుడు నా బాల్యం గుర్తుకొస్తుంద"ని చెప్పింది.

